నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 15, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు





మహా శివరాత్రికి ఆలయాలు ముస్తాబు



# హర హర.. మహాదేవ

2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) : హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగ మహాశివరాత్రి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు శివాలయాలు ముస్తాబయ్యాయి. విద్యుత్ దీపాలంకరణలో ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శివపార్వతుల వివాహము జరిగిన రోజును మహాశివరాత్రిగా పేర్కొంటారు. శివరాత్రి రోజు రాత్రి శివుడు తాండవము చేసిన రోజుగా చెబుతుంటారు. శీతాకాలం చివర్లో వేసవి కాలం ముందు వచ్చే మాఘ మాసంలో మహాశివరాత్రి వస్తుంది. శివాలయాలు శివనామస్మరణతో మారుమోగుతాయి. శివపార్వతుల కళ్యాణాన్ని భక్తులు కనుల విందుగా తిలకిస్తారు. స్వామి వారి కృపకు పాత్రులవుతారు. కళ్యాణం సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చుంటారు. వేద పండితులు శాస్త్రోక్తంగా శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహిస్తారు. మహాశివరాత్రి రోజు శివుడు లింగాకారంలో ఆవిర్భవించాడని శివ పురాణము పేర్కొంది. మాఘ మాసంలో కృష్ణపక్ష చతుర్దశి రోజున మహాశివరాత్రి వస్తుంది. సంవత్సరంలో వచ్చే శివరాత్రులలో మహాశివరాత్రి అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సూర్యాపేట, పిల్లలమర్రి, మేళ్లచెరువు, హుజూర్నగర్, మిర్యాలగూడ, యాదగిరిగుట్ట, కోదాడ, నార్కెట్పల్లి, దేవరకొండ, వాడపల్లి, దామరచర్ల తదితర శివాలయాలలో మహాశివరాత్రి వేడుకలు భక్తి పారవశ్యంతో నిర్వహించేలా ఆలయ కమిటీల సభ్యులు, పూజారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. శివరాత్రి రోజు బిల్వ ఆకులు శివుడికి సమర్పణల ద్వారా జరుపుకుంటారు. ఉపవాసము ఆచరించడంతోపాటు జాగరణ చేస్తారు. శివ భక్తులకు అత్యంత పర్వదినం. శివ పూజలు, అభిషేకాలు, అర్చనలు, శివ లీల కథా

- శివుడు తాండవం చేసిన రోజు
- మహాశివరాత్రి రోజు లింగాకారంలో ఉద్భవించిన శివుడు
- అభిషేక ప్రియుడు
- ఓం నమఃశివాయ నామస్మరణ
- సృష్టి, స్థితి, లయ కారకుడు శివుడు
- పంచాక్షరి మంత్రానికి ప్రాధాన్యత
- మేళ్లచెరువులో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభం
- దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న మేళ్లచెరువు శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరుడు
- శివపార్వతుల కళ్యాణ నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం

## సూర్యాపేట పట్టణాభివృద్ధికి
# అవిరళ కృషి
### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి




ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) సూర్యాపేట పురపాలక సంఘాన్నిఅవినీతి రహిత పురపాలక సంఘంగా తీర్చి దిద్దాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవుపలికారు.గతంలో సూర్యాపేట పురపాలక సంఘంలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలు పునరావృతం కాకుండా నూతన పాలక మండలి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఉద్బోధించారు.నూతనంగా ఎన్నికయిన సూర్యాపేట పురపాలక సంఘం ప్రతినిధులు శనివారం సాయంత్రం హైదరాబాద్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.48 వార్డులకు గాను 31 స్థానాలలో విజయం సాధించిన కౌన్సిలర్లను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

2 లో..




2 లో..

- ఉమ్మడి జిల్లాల్లో కాంగ్రెస్ ప్రభంజనం
- మున్సిపల్ పోరులో హస్తం హవా
- పట్టణాల్లో కాంగ్రెస్ ఆధిపత్యం
- బీఆర్ఎస్‌కు భారీ ఎదురు దెబ్బ

# గులాబీ కోటకు బీటలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: ఉమ్మడి జిల్లాల్లో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు జిల్లా రాజకీయాల్లో భారీ మార్పులకు దారితీశాయి. పట్టణాల్లో ఎన్నో ఏళ్లుగా కొనసాగిన గులాబీ పార్టీ ఆధిపత్యానికి ఈసారి పట్టణ ఓటర్లు గట్టి ముగింపు పలికారు. కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇవ్వడం ద్వారా పట్టణ పాలనలో కీలక బాధ్యతలను అప్పగించారు. జిల్లాలోని వివిధ మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 359 వార్డులకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 234 స్థానాలను కైవసం చేసుకుని అఖండ విజయాన్ని నమోదు చేసింది. బీఆర్ఎస్ పార్టీ కేవలం 79 స్థానాల్లో మాత్రమే గెలుపొందడం పార్టీ శ్రేణులను తీవ్ర నిరాశకు గురిచేసింది. బీజేపీ 15 స్థానాలు, సీపీఐ మూడు స్థానాలు, సీపీఎం రెండు స్థానాల్లో విజయం

## హర హర.. మహాదేవ

### మొదటి పేజీ తరువాయి..

పారాయణాలు జరుపుకుంటారు. శైవులు ధరించే విభూతి తయారు చేయడానికి ఈరోజు పవిత్రమైనదిగా భావిస్తారు. రోజంతా భక్ తులు ఓం నమశ్శివాయ నామస్మరణ చేస్తారు. పలు దేశాలలో కూడా మహాశివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. నేపాల్ లో పశుపతినాథ్ ఆలయం వద్ద కూడా వేలాదిమంది భక్తులు వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అవుతారు. పశుపతినాథ్ దేవాలయము నేతి దీపపు కుందులతో కనుల పండుగగా ఉంటుంది. భాగమతి నదిలో స్నానం చేసి భక్తులు మహాశివరాత్రి పర్వదినాన్ని జరుపుకుంటారు. ఉజ్జయిని ఆలయం కూడా అత్యంత ప్రాముఖ్యం పొందింది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలలోని దేవాలయాలలో కూడా శివరాత్రి వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతుంది. వివిధ పురాణాలు మహాశివరాత్రి ప్రాముఖ్యతను వివరించాయి. శైవ సాంప్రదాయంలో ఒక పురాణం ప్రకారము సృష్టి, స్థితి, లయ కారకుడైన శివుడు తాండవం చేసే రాత్రి. మరొక పురాణంలో శివుడు, పార్వతి వివాహము చేసుకున్న రోజుగా చెబుతారు. మరో పురాణం ప్రకారం శివరాత్రి అనేది సంవత్సరానికి ఒకసారి శివలింగాన్ని పూజించడం గతంలో చేసిన పాపాలను ప్రక్షాళన చేసుకోవడానికి పుణ్యమార్గంలో జీవించి కైలాసాన్ని చేరుకోవడం క్షీరసాగర మదన సమయంలో ఉద్భవించిన హాలాహలం నుంచి ప్రపంచాన్ని కాపాడేందుకు శివుడు దాన్ని సేవించి కంఠంలో దాచుకొని నీల కంఠుడనే పేరు పొందిన రాత్రిగా పేర్కొంటారు. మహాశివరాత్రి రోజు నిర్వహించే వ్రతానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. శివుడు వ్రతము విశేషాలను తెలియజేస్తాడు. బ్రహ్మ విష్ణు ఆదిగా గల దేవతలు శివుడిని ధూప దీపాలతో అర్చన చేశారు. మెచ్చిన శివుడు అక్కడి వారితో ఈరోజు చేసిన పూజకు సంతోషించానని తాను అవతరించిన ఈ తిథి శివరాత్రి పర్వదినముగా ప్రసిద్ధి చెందుతుందన్నారు. శివరాత్రి రోజు భక్తితో లింగ రూపముగా, సహకార రూపంగా ఎవరు పూజిస్తారో వారికి మహా ఫలము కలుగుతుందని శివుడు పేర్కొన్నాడు. తాను అగ్ని లింగ రూపంగా ఆవిర్భవించిన ప్రదేశము అరుణాచలముగా ప్రసిద్ధి చెందగలదని చెబుతాడు. రుద్రాభిషేకాలను నిర్వహిస్తారు. శివుడు అభిషేక ప్రియుడు. పంచాక్షరి మంత్రాన్ని ఈ సందర్భంగా పఠిస్తారు. మహా మృత్యుంజయ మంత్రాన్ని పఠిస్తారు. దీనిని త్రయంబక మంత్రం, రుద్ర మంత్రం, మృత సంజీవని మంత్రం అని కూడా అంటారు. ఈ మంత్రం మృత్యు భయం పోగొట్టేందుకు మోక్షం కోసం జపిస్తారు. శివ సహస్రనామ స్తోత్రం లో వేయి నామాలు శివుని గొప్పతనాన్ని వివరిస్తాయి. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువులో శ్రీ స్వయంభు శివాలయము దక్షిణ కాశీగా వీరాజిల్లుతుంది. ఈ ఆలయంలో ఐదు రోజులపాటు మహాశివరాత్రి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీ ఇష్టకామేశ్వరి శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి వారి కళ్యాణం మహోత్సవములు బ్రహ్మోత్సవములు ఐదు రోజులు మహా తిరునాళ్ల జాతరకు పవిత్ర శ్రీ స్వయంభు దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సుమారు 6 లక్షల మంది భక్తులు ఈ తిరునాళ్ల జాతరలో పాల్గొంటారని నిర్వాహకులు పేర్కొన్నారు. పురాతన కాలంలో ఇక్కడ స్వయంభు శివలింగం నాపరాళ్లతో స్వయంభుగా ఉద్భవించి వెలసింది. స్వామివారు భక్తుల కలలోకి వచ్చి ఇక్కడ నేను శ్రీ స్వయంభు గంగా శివపార్వతులుగా వెలసినాను వెంటనే ఆలయాన్ని నిర్మించి నిత్యాభిషేకాలు జరపాలని కలలో చెప్పారు. ఈ క్రమంలో మేతమేస్తున్న ఆవుల మందలో ఒక ఆవు నాపరాలలో ఉన్న శ్రీ స్వయంభు శివలింగానికి ప్రతిరోజు తన పొదుగు ఆనిచ్చి పాలు ఇవ్వడం శివలింగంపై పాలు కారటం కనిపించింది. ఈ క్రమంలో గ్రామ ప్రజలంతా, భక్తులు కలిసి ఆలయాన్ని నిర్మించి నిత్యభిషేకాలు నిర్వహించడం ప్రారంభించారు. శివలింగంపై మూడు చేతివేళ్ల పట్టే రంధ్రం ఉంటుంది. ఈ రంధ్రం నుంచి ఆలయ అర్చకులు గంగా జలాన్ని తీస్తూ ఉంటే రాత్రి పగలు గంగాజలం వస్తుంది. శివలింగం ముందు భాగంలో శివుడు వెనుక భాగంలో పార్వతి దేవి పై భాగంలో గంగా దేవి కనిపిస్తుంది. తొలుత ఒక్క అడుగు ఎత్తులో ఒక్క బొట్టుతో వెలిసింది. ప్రతి వంద సంవత్సరాలకు ఈ శివలింగము ఒక్క అడుగు ఎత్తు పెరుగుతూ మరొక బొట్టు తయారు అవుతుంది. ఇప్పటికీ సుమారు 6 అడుగుల ఎత్తుగా శివలింగం పెరిగింది. ఈ విధమైన మహిమగల శివలింగం ప్రపంచంలో ఎక్కడా లేదని ముఖ్యమైన అనుభవజ్ఞులైన వేద పండితులు పేర్కొన్నారు. ఆలయంలో వేడుకల నిర్వహణ గాను రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కోటి రూపాయలు మంజూరు చేయించారు. ప్రతి సంవత్సరం నిధులు మంజూరు చేయించడంతో దిన దినాభివృద్ధి చెందుతుంది. శనివారము మేళ్లచెరువు గ్రామంలో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. గ్రామ వీధుల్లో లైటింగ్ ప్రభలను సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలను ఉత్తం పద్మావతి దంపతులు ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఆ తర్వాత రుద్రాభిషేకాలు, కళ్యాణ మహోత్సవము నిర్వహిస్తారు. ఐదు రోజులపాటు అన్నదానం కూడా చేపడతారు. ఈనెల 16 నుంచి నాలుగు రోజులపాటు ఉమ్మడి రాష్ట్రస్థాయి ఎద్దుల పందాలు, 17వ తేదీ ఉమ్మడి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు, భజన కోలాటాలు, సాంఘిక పౌరాణిక డ్రామలు ప్రదర్శన, నాటక ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈనెల 19న పవళింపు సేవ ఉత్సవము బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమాలతో కార్యక్రమాలు ముగుస్తాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రాముఖ్యత సంతరించుకున్న శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకల నిర్వహణలో భాగంగా శివపార్వతుల కళ్యాణము అత్యంత ఘనంగా జరగనుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

## గులాబీ కోటకు బీటలు

### మొదటి పేజీ తరువాయి..

సాధించగా, 26 స్థానాల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధించడం ఎన్నికల రాజకీయ సమీకరణాలను మార్చేసింది.

**కీలక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ఆధిపత్యం…**

జిల్లాలోని ప్రధాన మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. అనేక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ రావడం గమనార్హం. గతంలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన స్థావరాలుగా ఉన్న వార్డుల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు.కొత్తగా ఏర్పడిన కాలనీలు, పట్టణ పరిసర ప్రాంతాలు, అభివృద్ధి చెందుతున్న నివాస ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మద్దతు లభించింది. ముఖ్యంగా యువ ఓటర్లు, మహిళలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడంలో కీలక పాత్ర పోషించారు.

**ఇండిపెండెంట్ల ప్రభావం స్పష్టం…**

టికెట్లు రాక అసంతృప్తి చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు ఇండిపెండెంట్లుగా పోటీ చేయడం పార్టీకి పెద్ద దెబ్బగా మారింది. అధికార పార్టీకి చెందిన ఓటు బ్యాంక్‌లో చీలిక ఏర్పడి, ఇండిపెండెంట్లు 26 స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. పలు వార్డుల్లో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల కంటే ఇండిపెండెంట్లు అధిక ఓట్లు సాధించడం పార్టీ అంతర్గత పరిస్థితిని వెల్లడించింది.

**పోలింగ్ రోజున ప్రశాంత వాతావరణం,భారీగా ఓటింగ్…**

జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు, యువత అధికంగా ఓటింగ్‌లో పాల్గొనడం ప్రత్యేకంగా కనిపించింది. జిల్లా ఎన్నికల యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి ఎన్నికలను సజావుగా నిర్వహించింది. ఎక్కడా పెద్దగా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు.ఫలితాల వెల్లడి తరువాత కాంగ్రెస్ సంబరాలువఫలితాలు వెలువడిన వెంటనే జిల్లా కేంద్రంతో పాటు పలు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచి, ర్యాలీలు నిర్వహించి విజయోత్సాహాన్ని వ్యక్తం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని పట్టణాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

**బీఆర్ఎస్ నేతల్లో ఆందోళన ,సమీక్షకు సిద్ధం..**

ఈ ఫలితాలు బీఆర్ఎస్ పార్టీకి పెద్ద హెచ్చరికగా మారాయి. పార్టీ నాయకత్వం జిల్లా స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించి ఓటమి కారణాలను విశ్లేషించే అవకాశముంది. పార్టీని పునర్వ్యవస్థీకరించి ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. పార్టీల వారీగా ఫలితాలు (ఉమ్మడిజిల్లా పరిధిలో):కాంగ్రెస్ 234, బీఆర్ఎస్ 79,బీజేపీ 15,సీపీఐ 3,సీపీఎం2, ఇండిపెండెంట్లు 26 స్థానాల చొప్పున గెలుపొందారు. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీల పరిధిలో 104 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగా అందులో 64 స్థానాల్లో కాంగ్రెస్ ,19 స్థానాల్లో బిఆర్ఎస్, 12 స్థానాల్లో బిజెపి, ఒక స్థానంలో సిపిఐ, ఒక స్థానంలో సిపిఎం, ఏడుస్థానాల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపొందారు.

**జిల్లా రాజకీయాల్లో కీలక మార్పు..**

ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది ఏర్పడిన సంకేతంగా నిలిచాయి. పట్టణాల్లో కాంగ్రెస్ ఆధిపత్యం పెరగడంతో భవిష్యత్ ఎన్నికల్లో కూడా ఇదే ప్రభావం కొనసాగుతుందా అనే అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.మొత్తంగా ఈ ఎన్నికలు పట్టణ ఓటర్ల రాజకీయ ఆలోచనలో వచ్చిన మార్పుకు ప్రతిబింబంగా నిలిచాయి. కాంగ్రెస్ పార్టీకి ఇది భారీ విజయంగా నిలవగా, బీఆర్ఎస్ పార్టీకి ఆత్మపరిశీలన అవసరాన్ని గుర్తు చేసిన ఫలితాలుగా మారాయి.

## సూర్యాపేట పట్టణాభివృద్ధికి అవిరళ కృషి

### మొదటి పేజీ తరువాయి..

మాట్లాడుతూ జాతీయ రహదారి మీద ఉన్న సూర్యాపేట పట్టణం ఇప్పటివరకు ఊహించిన మేరకు అభివృద్ధి సాధించ లేక పోయిందన్నారు.పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద చూపిన ఆదరణ అనన్య సామాన్యమైనదని,ప్రజలు కాంగ్రెస్ పై అపారమైన నమ్మకంతో గురుతర బాధ్యత మోపారని వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు పని చేయాలని ఆయన ఉపదేశించారు.జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగా సూర్యాపేట పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఎప్పటికప్పుడు పట్టణాభివృద్ధిపై సమీక్షించుకుని ప్రత్యేక ప్రణాళికలు రూపొందించేందుకు కార్యాచరణ పథకాన్ని రూపొందించు కుందామన్నారు.అందుకు సరిపడా నిధులు తెచ్చి సూర్యాపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఏ.ఐ.సి.సి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి,సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,పిసిసి కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు లతో పాటు నూతనంగా ఎన్నికయిన కౌన్సిలర్లు మంత్రి ని కలిసిన వారిలో ఉన్నారు.

## చారిత్రాత్మక దేవాలయం ఛాయా సోమేశ్వరాలయం

### జిల్లా నలుమూల నుండి భక్తులు శివనామ స్మరణంతో దర్శనం

### మహాశివరాత్రి పర్వదినం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహణ

**నల్గొండ రూరల్ ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణానికి సుమారు 3 కిలోమీటర్ల దూరంలో పానగల్లు గ్రామంలో ఉన్న ఛాయా సోమేశ్వ రాలయం, పచ్చల సోమేశ్వరాలయం అత్యంత ప్రాచీన మైన చారిత్రాత్మక దేవాలయాలు. క్రీస్తు శకం 11,12వ శతాబ్దంలో కుందూరు చోళులచే నిర్మించిన ఈ ఆలయం శివలింగంపై రోజంతా స్థిరంగా పడే నీడ (ఛాయ) రహస్యానికి ప్రసిద్ధి, పచ్చల శిల్పకళలక ప్రసిద్ధి.ఛాయా సోమేశ్వరాలయం విశేషాలు రహస్యం: గర్భగుడిలోని



శివలింగంపై సూర్యుడు ఎటు తిరిగిన రోజంతా ఒకే స్తంభం నీడ పడుతుంది. ఇది 11, 12వ శతాబ్దపు అద్భుతమైన ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనం.

నిర్మాణం: ఇది త్రికూటాలయం అంటే మూడు గర్భగుడులు ఉంటాయి ఇది 11, 12వ శతాబ్దములో కుందూరు చోళులచే నిర్మించబడింది. ఆలయంలో రామాయణ, మహాభారతం నుండి భాగాల యొక్క శిల్పాలతో ఈ ఆలయ స్తంభాలు గొప్ప మగా అలరించాయి. ఈ ప్రాంత నుండి సేకరించిన అనేక శిల్పాలు పచ్చల సోమేశ్వర స్వామి దేవాలయం నిర్మించిన మ్యూజియంలో భద్రపరచబడ్డాయి. మ్యూజియంలో భద్రపరచిన పురాతన శివలింగం కొన్ని శిలా ఫలకాలు రామలింగేశ్వర నిర్మాణ సమయంలో జలశేషం అని పిలిచే ఒక గ్రామం నుండి సేకరించబడ్డాయి. ఇది పానుగల్ గ్రామంలోని శ్రీ చాయ సోమేశ్వర నుండి 1.2 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ అద్భుతమైన ఆలయము దాని శిల్పాలు అద్భుతమైన సృజనాత్మకత ఆలోచన మరియు శాస్త్ర విజ్ఞానాన్ని నిరూపిస్తుంది బ్రహ్మ విష్ణువుడు మూడు దేవతలు కలవు. ఈ ఆలయం అద్భుతమైన శిల్ప మరియు కళలు, పనిని కూడా ప్రదర్శిస్తుంది.శివరాత్రి సమయంలో భక్తులు భారీగా తరలి వచ్చి ప్రత్యేక పూజ నిర్వహిస్తారు. పానగల్‌లో పురావస్తు మ్యూజియం కూడా ఉంది సుమారు 800 ఏళ్ల కింద కుందూరు చాళుక్య ప్రభువైన ఉదయభానుడు రాజు ఈ ఆలయం నిలిచినట్లు సమాచారం. ఈ ఆలయము త్రికూట ఆలయముగా మూడు గర్భాలతో ప్రసిద్ధి పొందింది. ఈ ఆలయం పడమర దిక్కున ఉన్న గర్భగుడిలో ఉన్న శివలింగం మీదుగా ఈ నీడ కనిపిస్తుంది ఇది వెలుతున్నంత సేపు ఒకే చోట స్థిరంగా ఉంటుంది. సూర్యుడు గమనం మారిన నీడలో ఎలాంటి మార్పు రాదు. సాధారణంగా నీడ అనేది వెలుతురుకు వ్యతిరేకంగా పడుతుంది. కానీ ఈ నీడ సూర్యుడి వెల్తురు పనిలేకుండా ఒకే చోట స్థిరంగా కనిపిస్తుంది. ఛాయా సోమేశ్వరాలయాన్ని త్రికుటాలయం అంటారు. ఈ ఆలయంలో మరో విచిత్రమైన విషయం ఏమిటంటే ఆ నీడ ఏ వస్తుందని విషయం ఎప్పటికీ అంతుచిక్కలేదు ఆలయంలోని రెండు స్తంభాల్లో ఒకదాని నీడ ఉండొచ్చని భావించిన ఒకే నీడ రెండు స్తంభాల మధ్యలో ఉండే గర్భగుడిలోని విగ్రహం వెనుక వైపు పడుతుంది. దీంతో ఈ నీడ దేనితోని ప్రశ్నగా మారింది. ఈ ఆలయంలోని మూడు గర్భగుడులు కూడా ఒక రీతిగా ఉంటాయి అయితే పడమటి గర్భగుడిలో మాత్రమే నీడ కనిపిస్తుంది. భక్తులంతా ఇది దేవుడి మాయని నమ్ముతారు. ఈ ఆలయ శిల్పం గర్భగుడిలో పడే నీడకు సూర్యుడికి కాంతితో పని లేకుండా పగటివేలలో వెలుతురు మాత్రమే ఉపయోగ నిర్మించినట్లు భావిస్తున్నారు. అయితే ఈ నీడ ఎలా ఏర్పడినది ఇప్పటికీ మిస్టరీని.

## సామాజిక సేవలో డాక్టర్ నరేందర్ రెడ్డికి అవార్డు

### చెన్నై యూనివర్సిటీ నుంచి అవార్డు ప్రధానం



**కట్టంగూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త,** మండల కేంద్రంలోని శ్రేష్ఠ ఆగ్రో ఫర్టిలైజర్స్ యజమాని అయిన డాక్టర్ బిల్లిపల్లి నరేందర్ రెడ్డి కి చెన్నై గ్లోబల్ ఉమెన్ పీస్ యూనివర్సిటీ (జి.హెచ్.పి.యు) నిర్వహించిన హానరీ అవార్డ్స్ 2026 డాక్టరేట్ ను అందుకున్నారు. ఈ అవార్డును వ్యవసాయ రంగంలో సామాజిక సేవ చేసినందుకుగాను ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి సత్యనారాయణరెడ్డి ప్రోత్సాహంతో తాను రైతు సేవా కార్యక్రమాలను చేపడుతున్నానని వెల్లడించారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, ఇదే స్ఫూర్తితో మరిన్ని రైతు సేవా కార్యక్రమాలను చేపడతానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రెడ్డిని పలువురు అభినందించారు. అభినందించిన వారిలో బిల్లిపల్లి సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, బిజెపి జిల్లా నాయకులు గున్నాల నాగరాజు ఉన్నారు.

## ఘనంగా బొల్లేపల్లి ఉపసర్పంచ్ జన్మదిన వేడుకలు

కట్టంగూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త,



మండలంలోని బొల్లేపల్లి గ్రామ ఉపసర్పంచి గాదగోని రవికుమార్ గౌడ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ వేడుకల్లో పాల్గొని రవికుమార్ గౌడ్ కు శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బొల్లేపల్లి సర్పంచ్ వల్లపు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జంజిరాల వెంకన్న, చింతల రవీందర్ రెడ్డి, వరికుప్పల లింగస్వామి, వరికుప్పల విక్టర్, గాదగోని లింగయ్య, చింతల అమృతా రెడ్డి, గట్టిగొర్ల సైదులు, ఆకుల రమేష్, ముషం యాదగిరి, పందుల రమేష్, వెంకన్న, పులసాని సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపులో కౌన్సిలర్లను కలిసిన మంత్రి ఉత్తమ్

నేరేడుచర్ల, ఫిబ్రవరి14 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ దక్కించుకోవడం తో కౌన్సిలర్లంతా క్యాంపుకు తరలివెళ్లారు. శనివారం హైదరాబాద్ క్యాంపులో ఉన్న కౌన్సిలర్ల ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి వారిని అభినందించారు. వారితో మాట్లాడారు. ప్రజలకు జవాబుదారిగా ఉండాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కొణతం చిన వెంకటరెడ్డిని ఎన్నికల ముందే ప్రకటించారు. వైస్ చైర్మన్ అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది.

## బతుకమ్మ కుంటలో వృద్ధురాలి మృతదేహం లభ్యం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని బతుకమ్మ కుంటలో కుళ్లిపోయిన వృద్ధ మహిళ మృతదేహం శనివారం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... చౌటుప్పల్ మండలంలోని రెడ్డిబావి గ్రామానికి చెందిన నందగిరి రాములమ్మ (81) గతేడాది డిసెంబర్ 19న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు పరిసరాలలో, బంధువుల ఇళ్లలో వెతికినా కనిపించకపోవడంతో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం బతుకమ్మ కుంటలో నీరు లేక ఎండిపోవడంతో సమీపంలో గొర్రెలను మేపేందుకు వెళ్లిన ఒర్రెతు కుంటలో కుళ్లిపోయిన మహిళ మృతదేహాన్ని గమనించి గ్రామస్తులకు, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా మృతదేహం రెండు నెలల క్రితం కనిపించకుండా పోయిన రాములమ్మగా గుర్తించారు. మతిస్థిమితం లేక చెరువు వైపు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెంది ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు.

## ఘనంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి జన్మదిన వేడుకలు

### ఆశీర్వదించిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి



**నేరేడుచర్ల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయన సతీమణి కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి తో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం కౌన్సిలర్ లతో పాటు క్యాంపులో ఉన్న సందీప్ రెడ్డి ని మంత్రి ఉత్తమ్ దంపతులు కలిసి సందీప్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో నేరేడుచర్ల లో కాంగ్రెస్ పార్టీ నుంచి కౌన్సిలర్లుగా గెలుపొందిన కొణతం చిన్న వెంకటరెడ్డి, తాళ్ల లావణ్య సురేష్ రెడ్డి,యారవ లక్ష్మీ శ్రీనివాస్, అబ్దుల్ కలీం, నన్నెపంగ శ్రీనివాస్, బొలిశెట్టి లక్ష్మయ్య, ఇంజమూరి శ్రీకాంత్, కొణతం మంజుల తదితరులు ఉన్నారు.

## గుండెపోటుతో పంచాయతీ కార్యదర్శి మృతి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని నేరద గ్రామ పంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మేకల వెంక టేశ్వరరావు (61) గుండెపోటుతో శనివారం కన్నుమూశారు. వివరాలిలా వున్నాయి.. ఆయన హయత్ నగర్ లో నివాసం ఉంటూ ప్రతిరోజూ విధుల నిమిత్తం నేరద గ్రామానికి రాకపోకలు సాగించేవారు. శనివారం రోజున హయత్ నగర్ లోని బస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై అపస్మారక స్థితిలో కుప్పకూలారు. అక్కడున్న ప్రయాణికులు గమనించి ఆసుపత్రికి తరలించేలోపే ఆయన మృతి చెందినట్లు సమాచారం. అనంతరం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి అనారోగ్యంతో ఉండటంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పడిన మానసిక ఒత్తిడి కారణంగా ఆయన గుండెపోటుకు గురై ఉండవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వెంకటేశ్వరరావుకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఆయన పదవీ విరమణ చేయాల్సి ఉంది. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన ఆయన మృతి పట్ల చిట్యాల మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

వలిగొండ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :





మండలంలోని సుంకిశాల గ్రామం రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు సుంకిశాల గ్రామానికి చెందిన పోలేపల్లి మనోజ్ కుమార్, వలిగొండ పట్నానికి చెందిన కల్లెం పరమేష్ ఇద్దరు స్నేహితులు సుంకి శాల ఆవాస గ్రామం మర్రిపాడుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో బైక్ పై అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ విద్యుత్ స్తంభాన్ని ఢీకొని తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు .వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఇద్దరు యువకులు మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మీలా యశోద బిక్షపతి మృతి

### పలువురి ఘన నివాళులు



**కట్టంగూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త,** కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీలా బిక్షపతి సతీమణి మీలా యశోద శుక్రవారం రాత్రి మృతి చెందారు. యశోద మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యశోద మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులైన మీలా వేణుమాధవ్, మీలా రఘు, మీలా చిట్టి లను ఓదార్చారు. మీలా యశోద బిక్షపతి కి ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నివాళులు అర్పించిన వారిలో కట్టంగూరు మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, మాజీ ఎంపీపీలు జెల్లా ముత్తిలింగయ్య, రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, కట్టంగూర్ సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్, ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెరుకు యాదగిరి, మిట్టపల్లి శివశంకర్, గట్టిగొర్ల సత్తయ్య, పెద్ది బాల నర్సింహగౌడ్, గోశిక అంజన్ కుమార్, మర్రి రాజారత్నం, అంతటి శ్రీను, రెడ్డిపల్లి వీరస్వామి, నర్సింగ్ దుర్గయ్య, చెగోని జనార్దన్, వార్డు సభ్యులు అయితగోని సైదులు గౌడ్, కానుగు శ్రీను, ఏకుల సుజాత సైదులు, ఏనుగు సైదులు, ముషం ఉమేష్, బొమ్మగాని మహేష్ గౌడ్, పులకరం శ్రీను, నాయకులు చెరుకు రామన్న, రాచకొండ యాదయ్య, ఎల్లయ్య, రమేష్ శ్రీశైలం, ఐతగోని వెంకన్న, అయితగోని మల్లికార్జున్ గౌడ్, యాదయ్య సాయి శివ సంతోష్ శివ ఉన్నారు. అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు గుడిపాటి శ్రీమన్నారాయణ, ఇల్లెందుల రామ్మూర్తి, సీనియర్ జర్నలిస్టు ఇల్లెందుల గోపీనాథ్, ఇల్లెందుల రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

# యూరియా యాప్ రద్దు చేయాలంటూ రైతుల ఆందోళన

**అనంతగిరి ఫిబ్రవరి 14 ప్రభాత వార్త:**

యూరియా బుకింగ్ యాప్‌తో ఆగమవుతున్నామని యూరియా మొబైల్ యాప్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే యూరియా పంపిణి చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళనకు దిగారు. మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో రైతులు సింగిల్ విండో గోదాంకు శనివారం యూరియా బస్తాలు సరఫరా జరుగుతున్నట్లు సమాచారం రావడంతో ఉదయం గోదాముకు తరలివెళ్లారు. అప్పటికే యూరియా స్టాక్ అయిపోయినట్టు యాప్‌లో కనిపించడంతో



రైతులు అసహనానికి గురయ్యారు. యూరియా బస్తాలు క్షణాల్లో అయిపోవడంపై కన్నెర్ర జేశారు. యూరియాలోటు, యాప్ బుకింగ్ సిస్టమ్‌తో విసిగిపోయిన రైతులు గోదాం వద్ద రాస్తారోకోకు దిగారు. యాప్ విధానంతో చదువురాని, ఆండ్రాయిడ్ ఫోన్లు లేని, ఆపరేటింగ్ రాని రైతులు అరిగోస పడుతున్నారని పేర్కొన్నారు. వరి పైర్లు కీలక దశలో ఉన్న సమయంలో యూరియా అందక పంట దిగుబడి కోల్పోయే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన యాప్ విధానంతో ఈ సమస్య తలెత్తిందని ఆరోపించారు. దీనిని తొలగించి రైతులకు సరిపడా యూరియా బస్తాలు అందుబాటులో ఉంచి, పాత పద్ధతిలో సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వాలు యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**మునగాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఉండాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్మారక సభ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మునగాల మండలానికి చారిత్రక నేపథ్యం ఉందన్నారు. సాయి ద రైతాంగ పోరాటంలో కీలక భూమిక పోషించిన అనేక మంది అసువులు బాసారని, భూమికోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా జరిగినటువంటి పోరాటంలో జగన్నాధపురం గ్రామం నుండి అనేకమంది క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు. ఈ పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాలను ఆయన కొనియాడారు. ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు వేసిన ఓటు హక్కు ద్వారా అధికారం లోకి వచ్చి అనంతరం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యా యని ఆయన విమర్శించారు . ఉచిత విద్యతోపాటు, ఉచిత వైద్యాన్ని అందించడంలో ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి నేటికీ కూడా మహిళలకు ఇవ్వలేదని ఆరోపించారు. కేంద్ర



ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు చేస్తుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు . కేంద్ర ప్రభుత్వం బడా బాబులకు అండగా ఉంటుందని, కొద్దిమంది బడా బాబుల చేతుల్లోని సంపద కేంద్రీకృతమై ఉందని తద్వారా పేదవాడు ఇంకా పేదవాడి గాని మిగిలిపోయారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనపై సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన తెలిపారు. ఎర్రజెండా ప్రజా సమస్యల పట్ల నిరంతర పోరాటం చేస్తుందన్నారు. కేరళ రాష్ట్రంలో ఉన్న విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఉచిత విద్యను అమలు చేయాలన్నారు. కేరళ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రతి ఒక్కటి తెలంగాణ ప్రభుత్వం అనుసరించాలని ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రభుత్వానికి సూచించారు. ప్రజలందరికీ సమానమైనటువంటి అవకాశాలు ఉండాలన్న, అలాంటి సమాజం కోసం పోరాడేది సిపిఎం పార్టీ ఎర్రజెండా మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం రోజురోజుకీ పెరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతోయువతను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని ఎన్నో ఆశలతో ఉద్యోగాలకు ఎదురుచూస్తున్న యువత చివరకు హైదరాబాదులో కూలి పనికి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో జరగబోవు ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల్లో అధికార ప్రభుత్వానికి యువత బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. పరిషత్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ కార్యకర్తలు సైనికుల పనిచేయాలన్నారు. గ్రామాలలో ఉండే కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక విధానాల పట్ల ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఎర్రజెండా పక్షాన నిలబడడం కోసం ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, ములకపల్లి రాములు, డి వైఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సర్పంచ్ బొల్లం యమున, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చలికూర స్వరాజ్యం, షేక్ సైదా, జూలకంటి విజయలక్ష్మి, సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వరావు, కలకొవ సర్పంచ్ వెంకటాద్రి, నర్సింహులగూడెం సర్పంచ్ కుంచం ఇందిరా నర్సయ్య, గ్రామ శాఖ కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కర్మ ఎవర్ని వదిలిపెట్టదు: మహేందర్ రెడ్డి..

**.. బొమ్మలరామారం( యాదగిరిగుట్ట ) ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**

బి ఆర్ఎస్ బిజెపి పార్టీ చీకటి ఒప్పందాలను యాదగిరిగుట్ట ప్రజలు తరిమికొట్టారని డిసిసి జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సంవత్సరాల గత ప్రభుత్వ పాలనలో గుట్ట ప్రజలకు ఏం అభివృద్ధి చేశారు మీ స్వలాభం కోసం మీ ఆస్తుల కోసం పాటుపడారే తప్ప గుట్ట అభివృద్ధి చేయలేదని అన్నారు. ఒకడు వార్డులో కనీసం 8 ఓట్లు కూడా రాలేదని ఆరో వార్డులో బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు లేక బిజెపి పార్టీకి ఓటేయమని స్వయంగా గొంగిడి మహేందర్ రెడ్డి చెప్పడం తొ బిజెపి టీఆర్ఎస్ పొద్దున లేస్తే కొట్లాడం రాత్రి అయితే ఒకటి అవ్వడం వారి నైజం అని అందుకే గుట్ట ప్రజలు బండకేసి కొట్టారని ఆయన అన్నారు కర్మ ఎవరిని వదలదని గతంలో అధికార మదంతో చైర్మన్ చేసుకుంటే నేడు ఒక్క సీటు కూడా గెలిచాలేని పరిస్థితి ఉందని ఆయన అన్నారు. నా బలం పదవులు డబ్బులు ఉన్న నాయకులు కాదని ఆలేరు నియోజకవర్గ ప్రజలే తన బలమని అన్నారు. ఆలేరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులు చూసి ప్రజలు కాంగ్రెస్కు ఓటేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ఆలేరు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ఆలేరు మున్సిపాలిటీ యాదగిరిగుట్ట మున్సిపాలిటీలను రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిస్తానని అన్నారు. సిపిఐ పార్టీ సహకారంతో ముందుకు పోయామని ఆలేరు. యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులుగోదా శ్రీరాములు ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.....

## ఉద్యోగ ఉపాధ్యాయ మిత్ర మండలి తరపున ఆర్థిక సహాయం



**చిలుకూరు ఫిబ్రవరి ఫిబ్రవరి 14 ప్రభాత వార్త**

మండల పరిధిలోని రామచంద్ర నగర్ ( కొత్త కొండాపురం, రామచంద్ర నగర్) గ్రామంలో శనివారం ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రమండలి రామునేని కళింగ రావు ( డి ఎస్ పి) మరియు వసకుల రామారావు( జి హెచ్ ఎం) వారి ఆధ్వర్యంలో అంకతే నరసయ్య వారి కుటుంబ సభ్యులకు స్వర్గీయ అంకతి నాగమ్మ, మరణ అనంతరం వారిపట్ల సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్ర మండలి తరఫున 75 కేజీల బియ్యం మరియు 40,500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు నరసయ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ మిత్ర మండలి వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాయలి నాగరాజు, వార్డ్ మెంబర్లు పాలకమండలి తదితరులు పాల్గొన్నారు.




## వ్యక్తిత్వ వికాసంతో సంతోషకరమైన జీవితం



**నడిగూడెం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ వ్యక్తిత్వ వికాసంతో సంతోషకరమైన జీవితం గడపవచ్చుని ప్రధాన భక్త, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, విజయీభవ సంస్థ వ్యవస్థాపకులు, ఉపాధ్యాయులు చారు గుండ్ల రాజశేఖర్ అన్నారు. స్థానిక కేజీబీవీ లో శనివారం నిర్వహించిన వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పలు సమయాలలో పని ఒత్తిడికి గురవుతున్నందున ఒత్తిడిని తగ్గించేందుకు 10వ తరగతి పరీక్షల్లో విజయం ఎలా సాధించాలో వాటి సోపానాలు వివరించారు. భయం వీడితే విజయం మీదే అని చెబుతూ సమయపాలన, ఆత్మవిశ్వాసం, అపజ యాలు విజయానికి మార్గాలు అన్నారు. స్ఫూర్తి నింపే విజయ గాథలు, ఓపిక, మానసిక ఏకా గ్రత మీద వర్క్ షాప్ నిర్వహించి పలు సూచనలు చేశారు. సోషల్ మీడియా దుష్ప్రచారాలు, జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. అభిరుచి పరీక్ష నిర్వహించి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రామమూర్తి, ఉపాధ్యాయుల సునీత పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సంతాపం



**నడిగూడెం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**

మంచి వ్యక్తిత్వం మనసున్న మనిషిని కోల్పోయామని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. వల్లాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రణబోతు బిక్షమారెడ్డి అనారోగ్యం తో మృతి చెందగ శనివారం సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన మనిషిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. అదే గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ కూడా అనారోగ్య కారణంగా మరణించడంతో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య, తవణం వెంకటరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నూకపంగు ఈదయ్య, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ వట్టికూటి వెంకన్న, జానిమియ ,రామ నరసయ్య, ఖాసిం, పుల్లయ్య, సంజీవరెడ్డి, వెంకట రాములు, వెంకటేశ్వర్లు, జమాల్ సాహెబ్, నాగుల్ మీరా, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలకు ఆలయాలు ముస్తాబు

**నడిగూడెం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**

నేడు మహా శివరాత్రి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. శివపార్వతుల కళ్యాణాన్ని అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయాల కమిటీ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. నడిగూడెం, బృందావనపురం, రత్నవరం, సిరిపురం, రామాపురం శ్రీరం గాపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాలలోని శ్రీ కోదండ రామ స్వామి, శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయఅర్చకులు కళ్యాణ నిర్వహణకు కావలసిన సామాగ్రిని సిద్ధం చేసుకున్నారు. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. జాగారం ఉంటారు.

# ముందస్తు వ్యాధుల నుండి పశు సంపదని సంరక్షిచుకోవాలి

**త్రిపురారం, ఫిబ్రవరి 14. ప్రభాతవార్త:.**

వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రధానమైన పశుసంపదను వ్యాధుల బారి నుండి కాపాడుకునేందుకు ముందస్తుగా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని అంజన పల్లి పశువైద్యాధికారి డాక్టర్ సంకలమద్ది శశికళ అన్నారు. పశుగణాభివృద్ధి సంస్థ !! పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మాటూరు గ్రామంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు, జీవాలకు వ్యాధి నిరోధక చర్యలను చేపట్టడంతో పాటు పశు వైద్యుల సూచనలు సలహాలు పాటించాలన్నారు. అనంతరం 61 గేదెలకు పలు రకాలు వ్యాధులను గుర్తించి వైద్యం అందించడంతోపాటు 38 దూ డలకు నట్టల నివారణ మందులు తా పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



స్థానిక సర్పంచ్ ధనావత్ వెంకట్రాం నాయక్, ఉప సర్పంచ్ వీర, గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి, గోపాల మిత్రలు అశోక్,అమర్ సింగ్, శ్రీను తదితరులున్నారు.

## సాగర్ సందర్శించిన ఎలక్షన్ అబ్జర్వర్

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ,ఫిబ్రవరి, 14:**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శనివారం నాడు మున్సిపల్ నల్గొండ జిల్లా ఎన్నికల పరిశీలకులు తెలంగాణ రాష్ట్ర విద్యా మండలి పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ జి. రమేష్ కుటుంబ సమేతంగా సందర్శించారు. నాగార్జునసాగర్ లోని విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి పెద్దవూర విద్యాశాఖ అధికారి తరి రాము, ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి, విజయ విహార్ మేనేజర్ కిరణ్ లు ఘనంగా స్వాగతం పలికారు. సాగర్ సందర్శనలో భాగంగా టూరిజం లాంచీలో నాగర్జున కొండ మ్యూజియాన్ని సందర్శించారు. అనంతరం స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలుర పాఠశాల పూర్వ విద్యార్థి కావడంతో తన కుటుంబ సభ్యులకు తాను చదువుకున్న తరగతి గదిని,నివాసమున్న రూమును, భోజనశాలను చూపించి పాత రోజులను గుర్తు చేసుకున్నారు.



అనంతరం బుద్ధవనం చేరుకొని బుద్ధ చరితవనం,ధ్యానవనం, మహాస్తుపాన్ని సందర్శించారు. వీరికి బుద్ధవనం అధికారులు బుద్ధవనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు. వీరికి నాగార్జునసాగర్ డ్యాం, నాగార్జున కొండ మ్యూజియం, బుద్ధవనం విశేషాలను స్థానిక టూరిజం గైడు సత్యనారాయణ వివరించారు. వీరితోపాటు టూరిజం పోలీసులు తదితరులు ఉన్నారు.

# విశ్వాసము, ఐక్యత, ఆశల సమ్మేళనమే మహిళా సదస్సు

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 14:**

హిల్ కాలనీలోని పరిశుద్ధ త్రిత్వ లూథరన్ దేవాలయ సంఘము ఆధ్వర్యంలో మహిళా సదస్సును శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సదస్సుకు "నేనికమీదట నిన్ను కట్టింతును, నీవు మరల తంబురాలను వాయింతువు" అనే ఆధ్యాత్మిక అంశాన్ని తీసుకుని హైదరాబాద్ నుండి విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక వక్త సిస్టర్ రూత్ జెర్మియా దైవ వాక్యాన్ని విశదీకరిస్తూ, విశ్వాసంలో స్థిరత్వం, ఆత్మీయ పునర్నిర్మాణం గురించి స్పష్టమైన సందేశాన్ని అందించారు. ఆమె ప్రసంగం మహిళలను ఆత్మీయంగా ఉత్తేజపరిచింది.ఉదయకాల సెషన్‌లో వేద పఠనము, ప్రత్యేక కీర్తనలు భక్తి వాతావరణాన్ని మరింత గాఢం చేశాయి. సాయంత్రం సెషన్‌లో "ప్రభువు వచ్చు వేళ" అనే ఆధ్యాత్మిక స్కిట్, కోలాట ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమమంతా క్రమశిక్షణతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో సాగింది.ఈ సదస్సును సంఘం అధ్యక్షురాలు శ్రీమతి నిర్మలా భూషణం కార్యదర్శి శ్రీమతి మేరీ ఆనందరావు, ఇంకా మహిళా సంఘ సభ్యులు సమన్వయంతో విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు.ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత నైతిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి అని మహిళా సంఘ సభ్యులు... సంఘ కాపరి. పి రమేష్ బాబు సంఘ అడ్మిన్ అడ్మినిస్ట్రేటర్ దేవంగి కోటేశ్వరావు సంఘ సంఘ ట్రెజరీ ఏ జాగవరావు..తమ అభిప్రాయాన్ని తెలిపారు.

## సాగర్ సందర్శించిన జిల్లా కలెక్టర్

**నాగార్జునసాగర్, ప్రభాతవా ఫిబ్రవరి, 14 :**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ లోని సాగర్ ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి, విజయ విహార్ మేనేజర్ కిరను జిల్లా కలెక్టర్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాగర్ జలాశయంలో లాంచీ లో విహరించి తర్వాత బుద్ధ వనాని సందర్శించారు. బుద్ధవనములోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ధ చరితవనం, ధ్యానవనం, మహా స్థూపాన్ని సందర్శించారు. అనంతరం బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షి ంచారు. అటుపైన మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించారు. వీరికి బుద్ధవనం



ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, బుద్ధవనం ఆర్ట్స్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావు, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధ వనం కండువాల తో, బుద్ధ వనం బ్రోచర్లతో కలెక్టర్ దంపతులను సన్మానించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ డ్యాం, బుద్ధవనం విశేషాలను వివరించారు.

# ఒక్కటి నుంచి పదమూడు దాకా

**(పరకాల ప్రభాత వార్త )**

పరకాల పురపాలక ప్రజలు ప్రస్తుతం ఎన్నికల్లో వినూత్న తీర్పునిచ్చారని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గత పురపాలక మండలిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానం నుండి పదమూడుకు పెరగడం గమనార్హం. దాంతో చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాలను అధిష్టించేందుకు మార్గం సుగమం అయింది. పరకాల పురపాలక మండలిలో మొత్తం 22 కౌన్సిలర్ వార్డు స్థానాలు ఉన్నాయి. గత పాలక వర్గంలో బిఆర్ఎస్ 16 స్థానాలు, బిజెపి 5 స్థానాలు, కాంగ్రెస్ ఒక్క స్థానంలో ఉన్నాయి. ఆనాడు చైర్మన్ పీఠాన్ని అధిష్టించిన బిఆర్ఎస్ ప్రస్తుతం విపక్షంగా మాత్రమే మిగిలింది. అధికార కాంగ్రెస్ పార్టీ పరకాల పురపాలకంలో కీలక పాత్ర పోషించేందుకు గానూ మెజార్టీని సంపాదించుకుంది. ప్రస్తుత ఎన్నికల్లో కనిపిస్తున్న విచిత్రం ఏమిటంటే అటు తరిగిన స్థానాలు, ఇటు పెరిగాయని చర్చ కొనసాగుతోంది. ఈ ఎన్నికలలో గెలుపు సాధించడానికి అభ్యర్థులు నానా తంటాలు పడడం పలువురిని విస్మయ పర్చడం గమనార్హం.ఓటుకు రూ. 2000 వేల నుంచి రూ. 7 వేల దాకా అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి తాంబులాలు అందించినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా పరకాల పురపాలక సంఘం చైర్మన్ పదవిని వైస్ చైర్మన్ పదవిని ఆశించే వ్యక్తులే పోటాపోటీగా ఎన్నికల్లో ఖర్చుకు వెనుకాడ లేదనే వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. ఇంకోమాట ఏమిటంటే గత పాలక మండలిలోని వారు కూడా ప్రస్తుత పురపోరులో ఉన్నప్పటికీ కొందరికి జయాపజయాలు మిగిలాయి. కాగా బిఆర్ఎస్ పాలనలో కన్నా కాంగ్రెస్ పాలనలోని పరకాల పురపాలకం ఆశించినంత అభివృద్ధి చెందాలని ప్రజలు ఆకాంక్షి స్తున్నారు. ఎందుకంటే పురపాలక మండలి ఏర్పడినప్పటి నుంచి గెలుపు పొందిన వారు ఆయా కౌన్సిలర్ వార్డులను పట్టించుకోలేదని, కేవలం పదవికి మాత్రమే పరిమితమయ్యారనే ఆరోపణలు కోకోల్లలుగా ఉన్నాయి. దానికితోడు పురపాలకంలోని అధికార వర్గం కూడా ప్రజా సమస్యల పట్ల ఎప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.ఇది పురపాలనకు నిదర్శనమని పరకాల జనం ఆరోపించడం విశేషం.




## ముత్యాలు ను సన్మానించిన బాల్య స్నేహితులు

**హాలియా ప్రభాతవార్త ఫిబ్రవరి 14**



తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో హాలియా పట్టణంలోని 9వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన చెరుపల్లి ముత్యాలు ను తన బాల్య స్నేహితులు శనివారం ఘనంగా సన్మానించారు. ముత్యాలు ప్రజా సేవే లక్ష్యంగా గత 25 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. ముత్యాలు భవిష్యత్తులో అనేక పదవులు అలంకరించాలని కోరారు. కార్యక్రమంలో బాల్య స్నేహితులు రేపాల రమేష్, మల్ రెడ్డి నాగిరెడ్డి, చాపల నరేందర్, వద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, నాగేండ్ల శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు గోవర్ధన్, బిక్షం, సైదయ్య, అబ్దుల్, సైదులు, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రషీద్, అంజయ్య, శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## 16న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:**



హాలియా మున్సిపాలిటీకి జరిగిన రెండవ సాధారణ ఎన్నికల్లో గెలుపొందిన 12 మంది కౌన్సిలర్ల నుండి చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక ఈ నెల 16వ తేదీన మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎన్నికైన 12 మంది కౌన్సిలర్ల చేత ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి మొదటగా కౌన్సిలర్ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అటు తర్వాత ఎన్నికైన సభ్యుల నుంచి చైర్మన్ కు, వైస్ చైర్మన్ కు పోటీలో ఉండే వారి పేర్లు ప్రతిపాదించడం, మెజార్టీ సభ్యులు వారిని ప్రతిపాదించడం, బలపరచడం మిగతా మెజార్టీ సభ్యులు ఆమోదిస్తే వారు చైర్మన్గా వైస్ చైర్మన్ గా ఎన్నికవుతారు. మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను 11 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో ఆ పార్టీకి చెందిన వారే చైర్మన్ గా ఎన్నిక కానున్నారు. అధిష్టానం ఎవరి పేరు సూచిస్తుందని గెలిచిన కౌన్సిలర్ అభ్యర్థులు ఉత్కంఠ నెలకొంది. చైర్మన్ రేస్ లో ప్రధానంగా 7వ వార్డు నుంచి గెలుపొందిన చింతల చంద్రరెడ్డి, 3వ వార్డు నుంచి గెలుపొందిన కుందూరు వెంకటరెడ్డి, 1వ వార్డు నుంచి గెలుపొందిన గౌని రాజ రమేష్ యాదవ్ ఆశిస్తూ తమ మనసులోని మాటను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి తమ పేర్లు పరిశీలించాలని కోరినట్లు సమాచారం.

## జిల్లా కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో చాటిన డివైఎస్ఓ

**ప్రభాతవార్త సుబేదారి:**

గోవాలో ఈనెల 12 నుండి 14వ తేదీ వరకు జరిగే ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సదస్సుకు హనుమకొండ జిల్లా యువజన, క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్ హాజరయ్యారు. శనివారం గోవాలోని యూనివర్సిటీ జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఖి ది లైఫ్ అండ్ అచీవ్మెంట్ ఆఫ్ ఠాకూర్ దేవ్ సింగ్ఖి అనే అంశంపై పేపర్ ప్రజెంట్ చేశారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం చెందిన అశోక్ కుమార్ వరంగల్ నిట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.రవి కుమార్ పర్యవేక్షణలో పీహెచ్డీ స్కాలర్ గా ఉన్నాడు. ఈ సందర్భంగా జిల్లా కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో చాటిన అశోక్ కుమార్ ను పలువురు అభినందించారు

# నేడే మహాశివరాత్రి.....ముస్తాబైన శివాలయాలు

**చండూరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:**

సనాతన ధర్మంలో మహా శివరాత్రి పండుగ చాలా ప్రత్యేకమైనదిగా పరిగణించబడుతుంది. ఇది శివపార్వతులనుఆరాధించే ప్రత్యేక రోజు. నమ్మకం ప్రకారం, నిజమైన హృదయంతో భోలేనాథుడిని పూజించేవారికి ప్రతి కోరిక నెరవేరుతుందని నమ్మకం. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చండూరు మండలంలోని గ్రామాలలో శివాలయాలు అన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, పూలతో ముస్తాబు చేశారు. శివరాత్రి శివుడు మరియు శక్తి యొక్క గొప్ప కలయిక అని చెబుతారు. ఉత్తర భారతీయుల ప్రకారం ప్రతి సంవత్సరం మాఘమాసం కృష్ణపక్ష చతుర్దశినాడు మహాశివరాత్రి వస్తుంది. పురాణాలుఈ పవిత్రమైన మహాశివరాత్రి రోజున సృష్టి ప్రారంభమైందని చెబుతున్నాయి. కొన్ని పురాణాలు ఈ రోజున శివుడు పార్వతి వివాహం చేసుకున్నారని కూడా చెబుతున్నాయి. భక్తులు ఈ వివాహ పండుగను మహాశివరాత్రి రోజున జరుపుకుంటారు.

ఉపవాసం ఎలా చేయాలి, ఏమి చేయాలి: ఈ రోజున మొదటగా శివ భక్తులు సంకల్పం తీసుకొని, పూజను ప్రారంభించవచ్చు. ఉపవాసం కూడా ఉంచవచ్చు. సంకల్పం పూజ ప్రారంభించే ముందు, ఈ పూజ పూర్తయి తమ కోరికలు నెరవేరుతాయని, దీని కోసం ఒక సంకల్పం చేస్తారు. అందులోభాగంగా పండ్లు, డబ్బు, బియ్యం తీసుకోవాలి. ఇవన్నీ అందుబాటులో లేనప్పుడు చేతిలో నీటితో తీసుకొని మీ మనస్సు తో, ఇవన్నీచేతుల్లో ఉన్నాయని భావించాలి. అప్పుడు దానిని సంకల్పం అంటారు. శివరాత్రి రోజున ఆలయానికి వెళ్లి ముందుగా శివలింగానికి నీరు సమర్పించాలి. తరువాత పాలు, పెరుగు, నెయ్యి తేనె చక్కెరను శివుడికి సమర్పించిన అనంతరం శివలింగానికి పాలు సమర్పించి మళ్ళీ నీరు పోసి శివలింగంపై గంధపు తిలకం పండ్ల పువ్వులు, బిల్వపత్రాలు సమర్పించి, శివలింగం ముందు నెయ్యి దీపం వెలిగించి, రోజంతా శివ మంత్రాన్ని జపించాలి. బ్రాహ్మణుడితో రుద్రాభిషేకం చేయించుకోవాలి, దానిని పూర్తి చేయలేకపోతే, శివుడిని సమానంగా పూజిస్తూ, నమః శివాయ అనే పంచాక్షరి మంత్రాన్ని జపిస్తూ ఉండాలి. ఆ విధంగా శివారాధన చేస్తూ, పుణ్యఫలాన్ని పొందవచ్చని వేదాలు, పండితులుచెబుతున్నారు.

కోరిన కోర్కెలు తీర్చే బోళాశంకరుడు:

భక్తితో ఆరాధిస్తే ఆ భోళాశంకరుడు కరుణిస్తాడు. కోరిన కోర్కెలు తీరుస్తాడు. చెరకు రసంతో రుద్రాభిషేకం చేయాలి. పిల్లలు పుట్టాలనుకునే వారు శివుని లింగాన్నిపాలతో అభిషేకం చేయాలి. ఎవరికైనా ఆరోగ్యానికి సంబంధించిన ఏదైనా సమస్య ఉంటే ,రాత్రి పీడకలలు వస్తే, వారు ఖచ్చితంగా శివుని రుద్రుడిని కలశ నీటితో అభిషేకం చేయాలి. రుద్రాభిషేకం చేసిన తర్వాత, రాత్రిపూట జాగరణ, కీర్తన పారాయణం చేయాలి, ఎందుకంటే శివరాత్రి అంటే పవిత్రమైనరోజు. ఈ శివరాత్రిరోజున చేసేప పని అయినా చాలా ఫలవంతమైనది.

పేదవాడికి సాధ్యమైనంతవరకు దానం చేయాలి. డబ్బుదానం చేయాలి, అతని నుండి ఆశీర్వాదం తీసుకోవాలి. ఈ ఉపవాసం పాటించేవారికి సంపద, జ్ఞానం, జ్ఞానం, దీర్ఘాయువు మోక్షం లభిస్తాయి. ఇలా చేయడం ద్వారా కోరికలన్నీ నెరవేరుతాయి మరియు శివుడు కష్టాలన్నింటినీ తొలగిస్తాడు. ఈ పర్వదినం సందర్భంగా ఆ శివయ్య ఆశిస్సులు అందరికి కలగాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి.

# మునుగోడు వార్త




## నేడు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**తుర్కపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

నేడు తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ మహాశివరాత్రి పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 5: 30 నిమిషాలకు స్వామివారికి అభిషేకాలు, రాత్రి 9:45 నిమిషాలకు శివపార్వతుల కళ్యాణం, రాత్రి 11:30 నిమిషాలకు శివపార్వతుల పల్లకి సేవ, రాత్రి లింగోద్భవ సమయంలో రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్టు తెలిపారు .అనంతరం వీరభద్రుని పూజ, కాలభైరవ స్వామి పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పై కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు స్వామివారి కళ్యాణం అభిషేకాల్లో సాంప్రదాయ దుస్తులను ధరించి పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు

## ఫ్లడ్ లైట్స్ అందజేత...
## విద్యార్థులకు అండగా ఎన్ఎస్‌యుఐ



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:**

చెన్నారం ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ పాఠశాల కళాశాలలో యువనేత నేనావత్ అభిలాష్‌నాయక్ సూచన ఎన్ఎస్‌యుఐ దేవరకొండ నియోజకవర్గం నాయకుడు, గుర్రపుతండా సర్పంచ్ రామావత్ సేవానాయక్ ఆధ్వర్యంలో నవీన్‌రెడ్డి సహకారంతో సుమారు 6వేల రూపాయల విలువగల లైట్లను పాఠశాలకు బహుకరించగా, శనివారం ప్రిన్సిపాల్‌కి అందజేశారు. అనంతరం రామావత్ సేవనాయక్ మాట్లాడుతూ మా ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన పాఠశాలకు భవిష్యత్తులో అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శారద, ఎన్ఎస్‌యుఐ నాయకులు రాజేష్ యాదవ్, పిల్లి విష్ణుయాదవ్, బానావత్ అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# చింత్రియాలలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన తిరునాళ్లు

**చింతలపాలెం (ప్రభాత వార్త ) ఫిబ్రవరి 14:**

మండలంలోని చింత్రియాల గ్రామంలో 34వ వార్షికోత్సవ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు శనివారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి స్వామి వారికి సుప్రభాత సేవ, విశ్వక్షేణ పూజ, రక్షాబంధనం, అఖండ దీపారాధన, నిర్వహించారు. సాయంకాలమున శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి స్వామి వారికి అర్చకులు అగ్నిహోత్రం కిశోరాచార్యులు, యాగ్నికులు అగ్నిహోత్రం వాసుదేవ భట్టాచార్యులు, సాయి కృష్ణమాచార్యులు చేతుల మీదగా కళ్యాణ మహోత్సవం నిర్వహించి పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ఈ వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో



పాల్గొన్నారు. స్వామి వారి కల్యాణ వేడుకల్లో ఎర్ర గొర్ల పకీరయ్య దంపతులు, గ్రామ సర్పంచ్ సకినాల తిరుపతి రావు దంపతులు, మూలగుండ్ల కృష్ణారెడ్డి దంపతులు, తిరుమలవరపు నరసింహ రావు దంపతులు పీటలపై పలు దంపతులు కూర్చొని భక్తి శ్రద్ధలతో స్వామి వారి ఆశీస్సులకు పాత్రులయ్యారు. మొదటి రోజు ప్రారంభమయిన ఈ వేడుకల్లో గ్రామం అంతా పండుగా శోభ సంతరించుకుంది.

**గతంలో ఎన్నడూ జరగని విధంగా మేళ్లచెర్వు జాతరకు ధీటుగా చింత్రియాల జాతర**

గతంలో ఎన్నడూ జరిగిన విధంగా కృష్ణా పరివాహక ప్రాంతమైన చింత్రియాల గ్రామంలో నూతన ఉత్తేజంతో ఆరు రోజులు పాటు ఈ తిరునాళ్లను గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇరు రాష్ట్రాల ఎద్దులు బండలాగుడు ప్రదర్శనలో భాగంగా సీనియర్ విభాగంలో గెలుపొందిన

మొదటి విజేతకు హోండా షైన్ బైక్ ను, ద్వితీయ విజేతకు హెచ్‌ఎఫ్ డీలక్స్ బైకును బహుమతులుగా కేటాయించడంతో రైతులకు, ప్రజలకు ఈ సంవత్సరం జాతర ప్రత్యేక ఆకర్షణీయంగా మారింది. అంతేకాకుండా ప్రతి విభాగంలో 8 మంది విజేతలకు బహుమతులను అందజేయనున్నారు. అదే విధంగా కబడ్డీ పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ



**అనంతగిరి ఫిబ్రవరి 14 ప్రభాత వార్త:**

మండలంలోని గోండ్రియాల గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. వివిధ హోదాలలో విద్యార్థులు అధికారులుగా వ్యవహరించి అబ్బురపరిచారు. మరో పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దారెల్లి నాగలక్ష్మి వేణు ప్రసంగించారు. వారు భవిష్యత్తుకు పునాదులు పాఠశాల దశనుండే అమర్చుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగే విధంగా ప్రతి ఒక్కరూ చదువుకోవాలని కోరారు. విద్యార్థి దశ నుండే మంచి లక్షణాలు అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ మేరకు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం విషాదాంతం..

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెండ్

**మర్రిగూడ ఫిబ్రవరి 14 ప్రభాతవా**

సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన వృత్తి బాధ్యతలను పక్కనపెట్టి వ్యక్తిగత జీవనంలో తీసుకున్న తప్పుదారులు ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న విషాద ఘటన మండలంలో కలకలం రేపింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ ఘటనపై విద్యాశాఖ ఉన్నతాధికారులు సీరియస్‌గా స్పందించి సంబంధిత ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని వెంకేపల్లి తాండాకు చెందిన జటోతు బాలాజీ భార్య రజితకు అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జాటోతు హతీరాంతో వివాహేతర సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఈ విషయం భర్తకు తెలిసిన తరువాత తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర ఆవేదన కలిగించింది. ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మూడు రోజుల పాటు మృతదేహంతో నిరసన తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ నేపథ్యంలో ఘటనపై సమగ్ర విచారణ చేపట్టిన ఉన్నతాధి కారులు, వివాహేతర సంబంధం ఆరోపణలకు కారణమైన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వంరింత దర్యావ్తు



కొనసాగు తోందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఘటన సమాజంలో బాధ్యతాయుత స్థానాల్లో ఉన్నవారు తమ వ్యక్తిగత ప్రవర్తనలోనూ జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తుచేసిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం సహాయం

**నల్లబెల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన చిర్ర లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబానికి స్థానిక సర్పంచ్ పొదిల వసంత శోభన్ ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వేగంగా సమకూరుతున్న మౌలిక వసతులు

# దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి పనులు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 14**

నార్కెట్పల్లి మండలం చిన్న నారాయణపురం గ్రామంలో గుట్టపై గల మూడు గుండ్లలో సాక్షాత్తు స్వయంభుగా వెలిసి భక్తుల కోరికలు తీరుస్తూ వారి కొంగుబంగారంగా నిలుస్తున్న శ్రీ శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో దాతల సహకారంతో మౌలిక వసతులు వేగంగా సమకూరుతున్నాయి. మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సంకల్పించడం ఆ స్వామి కరుణాకటాక్ష వీక్షణాల కారణంగా దాతలు ముందుకు వచ్చి ఆలయానికి పలు మౌలిక వసతులను స్వయంగా ఏర్పాటు చేస్తూ ఆలయ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నారని ఆలయ ప్రధాన అర్చకులు బైరోజు సైదాచార్యులు అన్నారు. రెండు రోజుల క్రితమే ఆలయానికి వెళ్లడానికి మార్గం సుగం చేయడానికి దాతలు



సహకరించి జెసిబి లతో ట్రాక్టర్లతో మట్టి పోసి మార్గాన్ని ఏర్పాటు చేయగా, మరో దాత స్వామివారి గర్భాలయంలో గ్రనైట్ వేయించి తన భక్తిని చాటుకున్నారు. తాజాగా స్వామివారి నిత్య అభిషేకాలు, భక్తులకు ఉపయోగ పడే విధంగా నీటిని నిలువ ఉంచేందుకు 1000 లీటర్ల సామర్థ్యం గల సింథటిక్ ట్యాంకును, అవసరమైన పైపులతో సహా శివరాత్రి శుభ సందర్భంగా స్వామివారికి సమర్పించుకున్న నార్కట్పల్లి పట్టణానికి చెందిన చెరువుగట్టు దేవాలయ మాజీ డైరెక్టర్ మర్రి లింగస్వామి యాదవ్ మనీషా దంపతులు తమ భక్తిని చాటుకోగా, మరో భక్తులు బత్తిని రవి గౌడ్ సరితా దంపతులు ఆలయ ప్రాంగణంలో గల శ్రీ మాత్రే శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి సన్నిధికి స్తంభం పై నుండి సర్వీస్ వైర్లు, ట్యూబ్ లైట్లు, స్విచ్ బోర్డులను అమర్చి అమ్మవారి దేవాలయంలో విద్యుత్ దీపాలను వెలిగించి కాంతులీనే తల్లి దర్శనం మరింత మెరుగ్గా కనిపించేలా చేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు ఆ శంభు లింగేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా అందాలని, కోరుకుంటున్నామన్నారు ఆలయ ప్రధాన అర్చకులు బైరోజు సైదాచార్యులు. వీరిని ఆదర్శంగా తీసుకుని ఆలయ అభివృద్ధికి మరింతగా దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం దాతలు సన్మానించి వేదాశీస్సులు, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.




# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**నకిరేకల్ .ప్రభాతవార్త .ఫిబ్రవరి. 14**

నకిరేకల్ పట్టణంలోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ మారుపాక నర్సయ్య సమక్షంలో, ఏవో సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పరిపాలనా హోదాలను స్వీకరించి ఒకరోజు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు విద్య బోధన చేయడంలో ఎంతో కష్టపడుతున్నారు. ఈరోజు తెలుసుకున్నామని గురువుల మాటలు వింటే లక్ష్యాన్ని అందుకోవచ్చు అని పలువురు విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు సి.ఎస్‌గా శి.జస్వంత్, ఎడ్యుకేషనల్ మినిస్టర్‌గా దీ. స్నేహిత, డిస్ట్రిక్ట్ కలెక్టర్‌గా పి. లికిత, జాయింట్ కలెక్టర్‌గా టి. రేణు శ్రీ, శిరిదీగా దిబీ. స్వాతి, డీఈవోగా ఎస్. తేజశ్రీ, ఎమ్మార్వోగా జీ. వైష్ణవి, ఆర్డీఓగా ఎండి. అఫ్రీన్, ఎంఈఓగా వి. పూజ, హై స్కూల్ ప్రిన్సిపల్‌గా వి. తనుష్మ, ప్రైమరీ



స్కూల్ ప్రిన్సిపల్‌గా వెన్నెలతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా , పీఈటీలుగా వివిధ పాత్రల్లో విధులు నిర్వహించారు. కార్యక్రమం ముగింపులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేశారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని నిర్వాహకులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తెలిపారు.

## మృతుని కుటుంబానికి నిత్యావసరాల పంపిణి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 14**



గోపలాయపల్లి గ్రామానికి చెందిన బైరాబోయిన ఆంజనేయులు ఇటీవల అకాల మరణం చెందారు. శనివారం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సంస్థ తరఫున 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపత్కాలంలో ఉన్న ప్రజలకు తోడుగా ఉండటం ఆసరా సంస్థ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేశగాని లెనిన్, గుండబోయిన శ్రీనివాస్, కానుగ జానీ, గడగోజు ఎల్లా చారి, తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ హాస్టల్‌లో రిఫ్రిజిరేటర్‌లో జర్రి కలకలం

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 14**

మహాత్మా గాంధీ యూనివర్సిటీ హాస్టల్‌లో రిఫ్రిజిరేటర్‌లో జర్రి కనిపించడం తీవ్ర కలకలం రేపింది. హాస్టల్‌లో పరిశుభ్రత, ఆహార భద్రతపై పలుమార్లు యూనివర్సిటీ అధికారులకు విద్యార్థులు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. విద్యార్థుల ఆరోగ్యంతో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ ఘటనకు నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు హాస్టల్ ముందు రిఫ్రిజిరేటర్‌ను బయటకు తీసి భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఏబీవీపీ అధ్యక్షులు హనుమాన్ చారి మాట్లాడుతూ యూనివర్సిటీ అధికారులు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న హాస్టల్ డైరెక్టర్ డా. దోమల రమేష్ విద్యార్థులను సమాధానపరచేందుకు ప్రయత్నించారు...అయినప్పటికీ విద్యార్థులు తమ డిమాండ్లపై నిలదొక్కుకుని సుమారు రెండు గంటలపాటు ఆందోళన కొనసాగించారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఇద్దరూ కీలకమే

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 14**



విద్యాబుద్ధులు, మంచి నడవడిక ఈ రెండు విద్యార్థులకు ఉండవలసిన ప్రధానమైన లక్షణాలు. విద్యార్థులు సర్వతో ముఖ అభివృద్ధికి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఇద్దరూ కీలకమే వీరిరువురి బాధ్యతారహితమైన కార్యాచరణతోనే చక్కని విద్యాబుద్ధుడు మంచి నడవడికదు భావితంలో ఉత్తమ కోరులుగా తీర్చిదిద్దబడతారని సాంఘిక సంక్షేమ వసతి గృహ కార్యదర్శి నాగరాజు అన్నారు. గురుకులాల కార్యదర్శి ఆదిత్య కృష్ణ ఆదేశాల మీద ప్రతినిమే రెండవ శనివారం పాఠశాలలో తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలి. కార్యక్రమంలో భాగంగా శనివారం ఆర్ నాగరాజు అధ్యక్షతన ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపల్ నరసింగరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచి విద్యాబుధ్ధులు, చక్కటి నడవడిక కలిగి భావి భారతదేశం ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో సమానంగా తల్లిదండ్రుల పాత్ర కూడా అత్యంత కీలకమైనదని అన్నారు. హాస్టల్లో మెరుగైన వసతులు కల్పించాలని ఉపాధ్యాయులు సరైన సమయానికి రావాలి భోజన వసతులు మెనూ పాటించాలని చదువు విషయంలో సమయం కేటాయించారు పిల్లల సామర్థ్యాలను మెరుగుపరచాలని క్రీడలలో కూడా అవకాశాలు కల్పించాలని తల్లిదండ్రులు కోరారు. విద్యార్థుల చదువు విషయం అన్ని విధాలుగా సహకరిస్తామని అయితే తల్లిదండ్రులు పిల్లలకి సరైన మార్గంలో నడిచేందుకు మాకు దర్శకులుగా ఉపాధ్యాయులతో పాటు సహకరించాలని కోరారు. సమావేశంలో తల్లిదండ్రుల కమిటీ కోశాధికారి రమేష్, కమిటీ సభ్యులు రేకల బిక్షం, దశరథ, సైదులు, ఉపాధ్యాయులు వైస్ ప్రిన్సిపల్ శశిధర్, సుధాకర్, భద్రయ్య, ఫిరోజ్ ఖాన్, పిఈటి కొంగరి వెంకటేశ్వర్లు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన,విహారయాత్రలు మానసిక ఎదుగుదలకు తోడ్పడతాయి



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 14**

పాఠశాల విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్రలు మానసిక ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడతాయి చదువు వల్ల కలిగే ఒత్తిడిని దూరం చేయడానికి ఉపయోగపడతాయని చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య అన్నారు. శనివారం చెరువుగట్టు గ్రామంలో ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను నిత్య వైజ్ఞానిక విహారయాత్ర హైదరాబాద్కు తీసుకువెళ్లారు ఈ సందర్భంగా సర్పంచ్ నేతగాని కృష్ణని వారి విహారయాత్ర బస్సు కార్యక్రమానికి ప్రారంభించారు కొత్త విషయాలను నేర్చుకొని వాటిని తవలన ఎందుకు కృషి చేయాలని అన్నారు కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాములమ్మ, ప్రధానోపాధ్యాయులు పద్మ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి పథంలో తొలి అడుగు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 14**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీల మేరకు గ్రామాన్ని



అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు గ్రామ సర్పంచ్ పాలకమండలి సభ్యులు సిద్ధమయ్యారు. గ్రామ పారిశుధ్యమే అభివృద్ధికి తొలి అడుగు అని భావించి గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారాలు పారేయకుండా వీధి వీధినా చెత్తకుండీలను ఏర్పాటు సర్పంచ్ బాత్కా మణెమ్మ మహేష్ ఉప సర్పంచ్ పాలకవర్గం తీర్మానంమేరకు తమ గ్రామ అభివృద్ధికి తొలి అడుగుగా ప్రధాన వీధుల్లో చెత్త కుండీలను ఏర్పాటు చేయూంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు గ్రామ అభివృద్ధి కోసం తాము చేస్తున్న పనులకు సహకరించాలని చెత్తాచెదారాలను వీధులలో కాకుండా చేతకుండీలలో మాత్రమే వేసేలా చూడాలని కోరారు.

## పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 14**

ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటు చికిత్స చేయించుకోలేని ఆర్థికంగా వెనుకబడిన పేద ప్రజల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి అని అన్నారు చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య. చెరువుగట్టు గ్రామానికి చెందిన గౌరీదేవి నరహరి ఇటీవల అనారోగ్య పారిన పడక వైద్య ఖర్చులకు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తు చేసుకోగా రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో బిల్లులు మంజూరై చెక్కులు అందినవి. మంజూరైన చెక్కును శనివారం గ్రామ సర్పంచ్ నేతకానీ కృష్ణ స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు వారాల రమేష్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి ,గంట శేఖర్, వార్డు సభ్యులు కూకుట్ల శ్రీకాంత్, వంటేపాక శిరీష శివకృష్ణ ,వనం శోభన్ బాబు, గంట యాదయ్య, గౌరీదేవి రాజు, వనం విజయ్ కుమార్, గాదె నర్సింహా, మేకల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో గ్రామ గ్రామాన గ్రంథాలయాలు అవసరం

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 14, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ గ్రామాన గ్రంథాలయాలు ఏర్పాటు అభివృద్ధిలో మేధావులు, రచయితలు, సాహిత్యకారుల పాత్రపై తెలంగాణ గ్రంథాలయ సంఘం మరియు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్లగొండ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఒకరోజు సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా గ్రంథాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య లక్ష్మణరావు, గౌరవ అతిథులు డాక్టర్ గోన రెడ్డి, డాక్టర్ బెల్లి యాదయ్య, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంఘం ప్రధాన కార్యదర్శి డా. రవికుమార్ చేగోని, గాదె వినోద్ రెడ్డి, డా. రాజారాం సుంకరి పాల్గొన్నారు.ఆచార్య లక్ష్మణరావు మాట్లాడుతూ.. తెలంగాణలో గ్రామ గ్రామాన గ్రంథాలయాలు నెలకొల్పాలని, గ్రామాల్లో వసూలు చేస్తున్న గ్రంథాలయ పన్నును విధిగా గ్రంథాలయానికి కేటాయించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాలు గ్రామాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, స్వచ్ఛందంగా గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తే తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.డాక్టర్ గోనారెడ్డి మాట్లాడుతూ.. గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ సహాయ సహకారాలు కావాలని, ప్రభుత్వాల నుంచి సహకారం అందిస్తేనే గ్రంథాలయాలు ఏర్పాటు చేయబడతాయని, కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ తరపున గ్రంథాలయాలకు సహకారం అందిస్తామని తెలిపారు. ఆచార్య బెల్లి యాదయ్య మాట్లాడుతూ.. ఉన్నతుల సహకారంతో స్వచ్ఛంద గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, వీధి వీధినా గ్రంథాలయాలు, కమ్యూనిటీ గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, గ్రంథాలయ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. గ్రంథాలయాలు నాలుగు కాలాలపాటు మనగలగాలంటే పాఠశాలల్లో, పౌర గ్రంథాలయాల్లో పాలకుల నియామకం చేపట్టాలన్నారు.డా. రవికుమార్ చేగొని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం



చైతన్యవంతమైనదని, ఈ ప్రాంతంలో గ్రంథాలయాలు స్వాతంత్ర్యానికి ముందు ఏర్పాటు చేయబడ్డాయని, నూతన జాతీయ విద్యా విధానం 2020 పాలసీలో చదివే అలవాటు పెంపొందింపజేయాలని, గ్రంథపాలకులు గ్రంథాలయ సేవలు అందించాలని నివేదిక తెలియజేసింది. అలాంటి గ్రంథాలయాల ఏర్పాటు సంస్కృతి ఇప్పుడు పునర్వికాసం చెందాలని కోరారు. డాక్టర్ రాజారాం మాట్లాడుతూ తెలంగాణలో గ్రంథాలయ ఉద్యమం బలోపేతం అవుతున్నదని, దానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని, పాఠశాలల్లో, కళాశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తూ పుస్తక పఠనాన్ని పెంపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కవి మూనాస వెంకట్, సుధారాణి, బైరెడ్డి కృష్ణారెడ్డి, మేరెడ్డి యాదగిరి రెడ్డి, ఎలికట్ట శంకర్, డాక్టర్ హస్సేనా, డాక్టర్ దుర్గాప్రసాద్, అంబటి వెంకన్న, కస్తూరి ప్రభాకర్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వట్టికూటి వెంకటేశ్వర్లు, పగడాల నరేందర్, డాక్టర్ లక్పతి, మోత్కూరు శ్రీనివాస్, పడిశాల నాగరాజు, బుచ్చిరాములు, రాజగౌడ్, పల్లె సతీష్, డా. బేబీ కుంజ, భావన ఋషి, రచయితలు, కవులు, కళాకారులు, గ్రంథ పాలకులు, గ్రంథాలయ శాస్త్ర విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# విద్య మనిషిని ఉన్నత స్థాయిలో నిలబెడుతుందిడి

**.ఎస్.పి శివరాంరెడ్డి**





**నల్గొండ రూరల్ ఫిబ్రవరి 14, ప్రభాత వార్త:** సమాజంలో విద్య ఒక్కటేనని అత్యంత స్థానంలో నిలబెట్టేదనీ ధనం, అధికారం కాదని నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి అన్నారు. నల్గొండ మండలం అప్పాజీపేట మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లాస్ట్ మినిట్ రివిజన్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ.. చదువురాని మనిషి వ్యక్తిత్వం వికసించడమే కాకుండా సమాజాభివృద్ధికి బలమైన పునాది పడుతుందనీ, విద్య ఉన్నచోట అవగాహన ఉంటుందని, అవగాహన ఉన్నచోట అభివృద్ధి జరుగుతుందని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు వచ్చిన అనేకమంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండి తమ లక్ష్యాలను నెరవేర్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్య మనిషికి కేవలం ఉద్యోగ అవకాశాల కోసమే కాదని మంచిని చెడును గుర్తించే వివేకాన్ని కూడా ఇస్తుందని అన్నారు. పిఆర్ఆర్ పౌండేషన్ చైర్మన్ చలం పాండురంగరావును డిఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు మాట్లాడుతూ.. విద్యతోనే సమాజ పురోగతి సాధ్యమవుతుందని విద్య మనిషిని అంధకారంలో నుంచి వెలుగు వైపు నడిపించే మార్గదర్శిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ భవాని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ఓటు విలువను రక్షించాలి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 15**

నల్గొండ జిల్లా మునిసిపాలిటీ ఎన్నికలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించిన ప్రతి ఒక్కరికీ బహుజన్ సమాజ్ పార్టీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నమ్మన్నారు ఆ పార్టీ ముఖ్య నాయకులు. ప్రజల విశ్వాసంతోనే బహుజన్ సమాజ్ పార్టీ సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తోంది. కానీ ఈ ఎన్నికల ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి తో పాటు సిపిఐ పార్టీ, సిపిఎం పార్టీ లాంటి పార్టీల నాయకులు ఓటర్లకు మందు, డబ్బు పంపిణీ చేసి వెయ్యి రూపాయల నుంచి ముప్పై వేల రూపాయల వరకు ఓట్లు కొనుగోలు చేసినట్లు బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఇది ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడి. ఈ తరహా అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన భారత ఎన్నికల సంఘం మరియు అధికార యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నాయని బీఎస్పీ ఆరోపిస్తోంది. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఇదే క్రమంలో, 10వ తేదీన హాలియా పట్టణ పరిధిలో కాంగ్రెస్ గూండాలు, సాగర్ ఎంల్ ఏ జై వీర్ రెడ్డి అనుచరులు బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిపై భౌతిక దాడి చేసి భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది. ఈ ఘటనను బీఎస్పీ తీవ్రంగా ఖండిస్తోంది. దాడి జరిగిన వెంటనే స్పందించి కేసు నమోదు (ఫైర్ ) చేయించిన డీస్పీ శివరామ్ రెడ్డి గారికి బహుజన్ సమాజ్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కత్తుల కాన్షీరామ్ (జోనల్ ఇంచార్జ్), కిరణ్ (నల్గొండ నియోజకవర్గ ఉపాధ్యక్షులు), గ్యార శేఖర్ (నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు) పాల్గొన్నారు. అలాగే బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు వంటేపాక యాదగిరి, మాజీ జిల్లా అధ్యక్షుడు శెట్టిపల్లి కాశీరాం , బహుజన కూలి రైతు సంఘ గుత్త వెంకట్ రెడ్డి, మధు శ్రీరామ్ సైదులు తాటిపాముల వెంకన్న గార్లు ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ఓటు విలువను రక్షించాలి. డబ్బు, మద్యం ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజలు చైతన్యంతో ముందుకు రావాలని బహుజన్ సమాజ్ పార్టీ పిలుపునిస్తోంది.






# రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ ఫిబ్రవరి 14, ప్రభాత వార్త:**



రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లా డుతూ.. ఆ భోళాశంకరుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. శివయ్య అనుగ్రహంతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ముఖ్యంగా రాష్ట్ర మౌలిక సదుపాయాలు, రోడ్ల నెట్వర్క్ బలోపేతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.“లయకారుడైన ఆ పరమశివుడు అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ఈ పవిత్ర లింగోద్భవ కాలం అందరికీ ప్రశాంతతను చేకూర్చాలని మనసారా కోరుకుంటున్నాను“ అని మంత్రి పేర్కొన్నారు.మహాశివరాత్రి జరుపుకుంటున్న భక్తులందరికీ, ముఖ్యంగా ఆలయాలకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్ల నిర్వహణపై అధికారులకు తగు సూచనలు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి రాజగోపాల్ రెడ్డి ఆర్థిక సహాయం

**దైద రవీందర్ చేతుల మీదగా రూ.లక్ష అందజేత**



**కట్టంగూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త,** మండలం బొల్లేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వరికిప్పల నాగరాజు ఇటీవల మృతిచెందడంతో శనివారం టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందజేసిన రూపాయలు ఒక లక్ష ను నాగరాజు కుటుంబానికి బొల్లేపల్లి సర్పంచ్ వల్లపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల కుటుంబాలను పార్టీ అన్ని వేళలా కాపాడుకుంటుందన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండే నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని, ఆయన అందజేసిన రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని నాగరాజు పిల్లల భవిష్యత్తు కు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లేపల్లి సర్పంచ్ వల్లపు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ గాదగోని రవి, మాజీ సర్పంచి జంజీరాల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల రవీందర్ రెడ్డి, వరికుప్పల లింగస్వామి, వరికుప్పల విక్టర్, గాదగోని లింగయ్య, చింతల అమృతారెడ్డి, గట్టిగొర్ల సైదులు, ఆకుల రమేష్, ముషం యాదగిరి, పందుల రమేష్, వెంకన్న, పులసాని సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

**వలిగొండ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**

మండలంలోని వివిధ గ్రామాలలో గల శివాలయాలను మహాశివరాత్రి పురస్కరించుకొని నిర్వాహకులు శోభాయమానంగా ఆలయాలను తీర్చిదిద్ది, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా ఏర్పాట్లను పూర్తి చేశారు. మండలంలోని మత్స్యగిరి దేవస్థానంలో గల పంచముఖ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శివరాత్రి రోజున స్వామి అమ్మవార్ల కళ్యాణం ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను ఆలయ ఈవో సల్వాద్రి మోహన్ బాబు ఏర్పాట్లను పూర్తి చేశారు. వలిగొండ మండల కేంద్రంలోని గుట్టపై శిఖరవలింగం, వలి భాష ఉండడంతో భక్తులు మతాలకతీ తంగా పూజాక్రమ కార్యక్రమాలు నిర్వహించేందుకు శివ భక్తులు అన్ని ఏర్పాట్లు చేశారు. శివరాత్రి సందర్భంగా వలిగొండ కొండపైకి మెట్ల దారి లేకున్న వందలాదిమంది రాళ్లు రెప్పలగుండా పైకి చేరుకొని స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించడం వలన కోరిన కోరికలు



తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అదేవిధంగా మండలంలోని రెడ్ల రేపాక గ్రామంలో గల భవాని శంకర రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా మండలంలోని సంఘం గ్రామం మూసీ నదిలో ఉన్న భీమ లింగేశ్వర స్వామికి శివరాత్రి సందర్భంగా భక్తుల తాకిడి అధికంగా ఉండడం వలన నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేశారు.

## శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్ శాసన సభ్యురాలు

**ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.**

మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలేరు మాజీ శాసన సభ్యురాలు మాజీ ప్రభుత్వవిప్ శ్రీమతి శ్రీ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిగారు రహీంఖాన్ పేట గ్రామంలోని పురాతనమైన శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవాలయంలో హోమం లో పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుదగాని కళావతి, లింగయ్య గౌడ్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చందర్ గౌడ్ జిల్లా నాయకులు కోరే బిక్షపతి,కాంబోజు భాను ప్రకాష్, మాజీ సర్పంచ్ మల్లెల పర్వతాలు, పార్టీ సీనియర్ నాయకులు నర్సి రెడ్డి, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి దుంప



పరుశరాములు మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మెరుగు అంజయ్య, ఆవుల మల్లయ్య కప్పే వెంకన్న, జోగు మచ్చగిరి తాళ్లపెల్లి సాయికుమార్ ఏముడాల ఆంజనేయులు తాళ్లపెల్లి నర్సయ్య బూడిది మహేష్ కర్రే నవీన్ కర్రే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు,

## ముస్తాబైన శివాలయాలు

**. మాచన్పల్లిలో గణపతి హోమం తో మొదలైన శివరాత్రి.హోమంలో పాల్గొన్న: సర్పంచ్ దాసరి సూర్యప్రకాశ్ రెడ్డి**

**బొమ్మలరామారం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాలలో శివాలయాలను ఘనంగా ముస్తాబు చేశారు మాచన్పల్లిలో రాముని గుట్టపై స్వయంభుగా వెలసిన శివాలయం లో మాచినపల్లి సర్పంచ్.సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు దాసరి సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం గణపతి హోమం తో శివరాత్రి ఉత్సవాలను మొదలై అఖండ దీపారాధన తో స్వామివారిని ఆరాధిస్తూ. కుటుంబ సమేతంగా హోమంలో పాల్గొన్నారు అనంతరం మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలలో ఉపవాస దీక్ష చేసేవారు మరియు భక్తులు తమ గుడిని సందర్శించాలని కొంగుబంగారంగా కొలిచే శివాలయం



అని పురాతన ఆలయం కావడంతో రాముని వనవాస కాలంలో రాముడే ప్రతిష్టించాడని మైమగల శివలింగాన్ని దర్శించుకుంటే కోరుకున్న కోరికలు తీరుతాయని ఆయన అన్నారు ఈ నెల 16 వరకు ఉత్సవాలు ఉంటాయని ప్రతిరోజు అన్న ప్రసాద వితరణ జరుగుతుందని ఆయన అన్నారు గణపతి హోమంలో స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం పాల్గొన్నారు...




## నేడు శ్రీ లక్ష్మీనరసింహస్వామి 32 వ అఖండ జ్యోతి యాత్ర ప్రారంభం

**బీబీనగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**



మహాశివరాత్రి పర్వదినం రోజున శ్రీ లక్షీ ్మనరసింహస్వామి 32వ అఖండ జ్యోతి యాత్ర యాదగిరి భవన్ బర్కత్ పుర నుండి ప్రారంభం కానున్నదని అఖండ జ్యోతి యాత్ర కమిటీ ఉపాధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే శ్రీ లక్షీ ్మనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అఖండ జ్యోతి యాత్ర బర్కత్ పుర నుండి యాదగిరి లక్షీ ్మ నరసింహ స్వామి సన్నిధికి చేరుకోనున్నదని తెలిపారు. దైవ కళా పూర్ణ దివంగత శ్రీ స్వామి జ్యోతిరానందుల వారి వజ్ర సంకల్పంతో అప్రతి హతం గా శ్రీ స్వామి వారి అఖండ జ్యోతి పాదయాత్ర కొనసాగుతూ మూడు దశాబ్దాలు పూర్తి చేసుకొని మహోన్నత స్థితికి చేరుకొని ముందుకు సాగుతున్నదని తెలిపారు. అఖండ జ్యోతి పాదయాత్రలో అందరూ భాగస్వాములై భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు. 17వ తేదీ మంగళవారం కొండమడుగు, బీబీనగర్ పట్టణ కేంద్రానికి చేరుకొని సాయంత్రం గూడూరు గ్రామం మీదుగా భువనగిరికి చేరుకుంటుందని తెలిపారు.

## బీసీలకు సముచిత స్థానం కల్పించాలి



**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

: రాష్ట్రవ్యాప్తంగా 16న నిర్వహించనున్న మేయర్,మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ ల ఎన్నికల నేపథ్యంలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని పార్టీలు బీసీలకు ఇచ్చిన హామీలలో భాగంగా మున్సిపల్ చైర్మన్లు, మేయర్లలో బీసీల వాటా ప్రకారం కేటాయించాలని అన్నారు. బీసీలకు అన్యాయం జరిగితే ప్రజా ప్రతినిధుల ఇండ్లను ముట్టడి స్తామని,రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గొట్టిపాముల బాబురావు,మాజీ మున్సిపల్ చైర్మన్ వెంట నరసింహ, మాటూరి అశోక్, ఎస్ వెంకటేష్, చిన్న మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతులు చేపట్టాలని సిపిఎం రైతు సంఘాల రాస్తారోకో

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.**

ఆత్మకూరు ఎం మెయిన్ రోడ్డు నుండి మోత్కూరు వరకు రోడ్డు అద్వానంగా ఉందని ప్రజా పాలకులకు తెలిసిన రోడ్డు గురించి పట్టించుకోవడంలేదని కోరుతూ సిపిఎం రైతు సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు శుక్రవారం నాడు తుక్కాపురం స్టేజి దగ్గర రాస్తారోకోలో పాల్గొని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరు బాలరాజు మాట్లాడుతూ పాలకుడు పట్టించుకోకపోవడం రోడ్డు మీద యాక్సిడెంట్లు ఇరువైపుల వాహనాలు ఢీకొనడంతో ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గత మూడు సంవత్సరాల నుండి ఈ రోడ్డు అద్వారంగా ఉన్న తుంగతుర్తి ఎమ్మెల్యే ఆలేరు ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం ఆలేరు ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం తో ఆక్సిడెంట్ లో మరణాలు ఎక్కువైతున్నాయని వాళ్ళు విమర్శించారు రోడ్డు మరమ్మతులు లేకపోవడంతో గత రెండు సంవత్సరాల క్రితం పోతిరెడ్డి పెల్లికి చెందిన మక్తల్ నవీన్ పడి అక్కడ ప్రాణాలు కోల్పోయారు బైకుల మరణాలు పదుల సంఖ్యలో ఎక్కువ అయ్యాయని పాలకులు అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపించారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ వైపు



చొరవ తీసుకొని ఈ రోడ్డు మరమత చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం రైతు సంఘం అధ్యక్షుడు పైన సత్యనారాయణ రెడ్డి మహేష్ బుగ్గ రాములు శ్రీశైలం అశోకు తదితరులు పాల్గొన్నారు

## శివరాత్రి సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.**

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా కీర్తిశేషులు జన్నాయి కోడె అమృతమ శంకరయ్య స్మారకార్థం మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల నిర్వహించే సంస్కృత కార్యక్రమాలకు హాజరుకావాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బిల్లు ఐలయ్య ను ఆహ్వానించారు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయనను కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి ముద్దసాని సిద్ధులు సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## మహాశివరాత్రికి ముస్తాబైన శైవ క్షేత్రాలు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14. ప్రభాతవార్త:.**

మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు శైవ క్షేత్రాలు ముస్తాబయ్యాయి. మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి పర్వత వర్ధిని సమేత శ్రీ ఆగస్త్యేశ్వర స్వామివారి దేవాలయంలో ఈనెల 15న వార్షిక కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ నిర్వహణకర్త చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆలయ అర్చకులు రాజగోపాలచార్యులు, శ్రీ సాయి కృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కళ్యాణ మహోత్సవం వేడుకలకు అందరూ



ఆహ్వానితులేనని, కళ్యాణంలో దంపతులు ముందుగా ఆలయ కమిటీ నిర్వాహకులు సంప్రదించాలన్నారు.

## మిర్యా ల“పుర పీఠం “దక్కే దేవరికి

**సామాజిక సమీకరణాల్లో ట్రెండు మారుతుందా?**
**అధిష్టానం నుండి సీల్ కవర్ లో పేరు వస్తుందా?**
**స్థానిక నాయకత్వమే నిర్ణ హిస్తుందా?**
**ఆశావాహుల్లో ఆందోళన... అధిష్టానం వైపు చూపు**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14. ప్రభాతవార్త:.**

మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఈనెల 16న జరగనున్న మున్సిపల్ చైర్పర్సన్ ల ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ పీఠాన్నిదక్కించుకునేందుకు మెజార్టీ స్థానాలు(31 కౌన్సిలర్ స్థానాలు) దక్కించుకున్న అధికార కాంగ్రెస్ లోని ఆశావాహులు అందుక నుగుణంగా పావులు కదుపుతున్నారు. మిర్యాలగూడ పుర పీఠాన్ని ఎక్కువ కాలం ఒకే సామాజిక వర్గం కొన్ని ఏళ్లు ఉండడంతో సామాజికసమీకరణాల నేపథ్యంలో జనరల్ మహిళా కేటగిరికి కేటాయించిన ఈ పుర పీఠాన్ని దక్కించుకునేందుకు జనరల్ కేటగిరిలో బలమైన సామాజిక వర్గం తమవంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా సుదీర్ఘకాలం తమ మున్సిపల్ పీఠాన్ని తమ సామాజిక వర్గానికే దక్కేలా




బలమైన ఆర్థిక వనరులు సామాజిక అండ కలిగిన వర్గం తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఆ సామాజిక వర్గానికి చెక్ పెట్టేందుకు పట్టణ కాంగ్రెస్ లో ప్రధాన భూమిక పోషిస్తూ చైర్ పర్సన్ పీఠాన్ని తగ్గించుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదులుకున్న నేతతో పాటు సీనియర్ కౌన్సిలర్ గా తమ భార్యకు అవకాశం ఇవ్వాలని అదే సామాజిక వర్గానికి చెందిన మరొక కౌన్సిలర్ తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. సామాజిక సమతుల్యతను పాటించి సామాజిక మార్పు కోరుతున్న పార్టీలో సీనియార్టీకా? ప్రస్తుతమున్న సామాజిక వర్గానికి చైర్మన్ పీఠం దక్కుతుందా అనేది వేచి చూడాల్సిందే.

## నడకతో సంపూర్ణ ఆరోగ్యం ప్రియురాలి స్మారక నడక యాత్ర

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**



నడకతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని సామాజిక వేత్త దానావత్ సైదా నాయక్ అన్నారు. శనివారం వాలంటేన్స్ డే పురస్కరించుకొని క్యాన్సర్ బారిన పడి మరణించిన తన ప్రియురాలు, జీవన సహచరి రూప జ్ఞాపకార్థం మిర్యాలగూడ నుండి సూర్యాపేటకు పాదయాత్ర చేపట్టారు. క్యాన్సర్ వ్యాధిని జయించాలంటే ప్రతీ ఒక్కరూ నడకతో పాటు వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జానకిరామ్ చౌదరి, శ్రీనివాస్, రాంబాబు, గగన్, కళ్యాణ్, సూరయ్య, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లింగోజిగూడెం రోడ్డు ప్రమాదంలో బాలిక మృతి

**చౌటుప్పల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**



మండలం లింగోజిగూడెం స్టేజి సమీపంలో శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలిక మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ డి. నర్సిరెడ్డి తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన వడ్డగోని రమేష్ తన కుమార్తె వడ్డగోని రిహాన్సిక (9) మధ్యాహ్నం సమయంలో మోటార్ సైకిల్ పై చౌటుప్పల్ నుండి అరెగూడెం వెళుతుండగా లింగోజిగూడెం స్టేజి సమీపంలో అదే వైపు వెళ్తున్న లారీ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి మోటార్ సైకిల్ ని వెనుక నుండి ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ పై వెళ్తున్నారు రమేష్ కుమార్తె కింద పడిపోగా లారీవెనుక టైరు రిహాన్సికపై నుండి వెళ్లిపోయింది. దీంతో తీవ్ర గాయాల గురైన బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. రమేష్ తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాలిక తల్లి వడ్డగోని మోనిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పరిమళించిన మానవత్వం... స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

**బీబీనగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**



ఆత్మీయ సమ్మేళనాలే కాదు ఆపదలో ఉన్నవారికి సాయం చేసే గుణం కూడా మాకు ఉందని పూర్వ విద్యార్థులు చాటుకున్నారు. చిన్నప్పటి నుండి తమతో చదువుకున్న స్నేహితుడు ఆకస్మికంగా మృతిచెం దగా.. అతని కుటుంబానికి ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుతున్నారు. మండల కేంద్రానికి చెందిన కొవ్వకుల వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉందని గ్రహించిన 19992000 బ్యాచ్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు తమ మిత్రుడి మరణంతో కలత చెందినా పూర్వ విద్యార్థులు వెంకటేష్ కుటుంబానికి అండగా నిలిచేందుకు అందరూ కలిసి తమకు చేతనైన సహాయం చేయాలనుకున్నారు. శనివారం అతని కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటేష్ కుటుంబానికి అండగా ఉంటామని చెప్పి రూ.34,000 నగదు,125 బియ్యం రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసుల రఘునందన్ గౌడ్, మాధవి, సామల వేణు, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి, తూపల్లి మహేందర్ రెడ్డి, పొద్దుటూరి నవీన్, బండ నరేందర్, అల్వాల కాటమయ్య, ఆవుల కృష్ణ, దవాడి శ్రీశైలం, పొట్ట సుధాకర్, రాగిరి మునిరాజు, గోరుకంటి మోహన్,ఊట్ల సాయిబాబా, ఎండి. యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## 16న ప్రజావాణి కార్యక్రమం రద్దు జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

: స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నికల నేపథ్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రకటన ద్వారా శనివారం తెలిపారు.అర్జీదారులు కలెక్టర్ కార్యాలయానికి రావద్దని జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

## మిర్యాలగూడ వార్త



## మున్సిపల్ చైర్మన్ బీసీ మహిళ కి కేటాయించాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళకు రిజర్వు కావడంతో బీసీ మహిళలకు కేటాయించాలని కోరుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ పీఠం నేటి వరకు బీసీలకు దక్కకపోవడం బాధాకరమని, మిర్యాలగూడ నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు సముచిత స్థానం దక్కడం లేదన్నారు. ఈసారైనా మున్సిపల్ చైర్మన్ పీఠం బీసీలకు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలగాని వెంకటేష్ గౌడ్, బోయపల్లి రవీందర్ గౌడ్, ఎర్రబెల్లి గంగాధర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 14ప్రభాతవార్త**



కార్యకర్తల కుటుంబాలకు, పార్టీని నమ్ముకుని,పార్టీకోసం పనిచేసే వారి కుటుంబాలకు పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని,ఇటీవల కల్వల పాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కేసాని పూర్ణయ్య తండ్రి కేసాని సత్తయ్య స్వర్గస్తులవ్వగ,స్థానిక నాయకుల ద్వారా విషయం తెలిసిన, మిర్యాలగూడ బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు.శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,భరోసానిచ్చారువారి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, సీనియర్ నాయకులు పొనుగోటి చొక్కారావు.సీనియర్ నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి.మాజీ ఎంపిపి పోకల శ్రీవిద్యరాజు.బొమ్మకల్ మాజీ సర్పంచ్ మారుతి వెంకట్ రెడ్డి.యూత్ నాయకులు నాంపల్లి జగన్. తదితరులున్నారు.

## తాండ్ర కుమార్ కి ఘన నివాళులు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**



ఎంసీపీఐ యు పోలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దివంగత కామ్రేడ్ తాండ్ర కుమార్ నాలుగో వర్ధంతిసభ శనివారం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ కామ్రేడ్ తాండ్ర కుమార్ పటేల్ పట్వారి గిరిని వ్యతిరేకిస్తూ రాజకీయంగ సైద్ధాంతికంగా చేసిన పోరాట స్ఫూర్తి ని ఆర్థిక రాజకీయ పెత్తందార్లపై కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, పోతుగంటి కాశి, చంద్రకళ, జ్యోతి, స్వర్ణమ్మ,కమల భాస్కర్ భరత్ మోనిక తదితరులు పాల్గొన్నారు

# మేళ్ళచెరువులో వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభూ శంభు లింగేశ్వర స్వామివారి ఆలయంలో శనివారం మహాశివరాత్రి ఉత్సవాలు శాస్త్రోక్తంగా అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం శివరాత్రి రోజున జరిగే శివపార్వతుల పవిత్ర కళ్యాణమహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా సమస్త సకల దేవీ దేవతలను కళ్యాణమునకు ముందురోజున ఆహ్వానించే ఆచార సంప్రదాయం ప్రకారం శనివారం నాడు తొలుత గణపతిస్వామివారికి అనేక పూజాకార్యక్రమాలు నిర్వహించి, శివపార్వతుల కళ్యాణమునకు ముఖ్య అతిధులుగా రావలసిందిగా దేవీదేవతలందరిని వేదపండితులు వేదపటనముతో ఆహ్వానించారు. ఆలయ ప్రాంగణములోని పవిత్రయాగశాల ప్రవేశ కార్యక్రమం నిర్వహించి చతుర్వేద పారాయణ ములు, వేదస్వస్తి నిర్వహించారు. అనంతరము స్థానా చార్యులు లోకక్షేమాన్ని కాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పటించారు. దేశం శాంతి సౌభాగ్యాలతో విరసిల్లాలని ప్రకృతి వైప రిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పాడిపంటలతో తులతూగాలని జనులందరికి ఆయురారోగ్యములు కలుగాలని ప్రజలందరూ సుఖసంతోషములతో జీవించాలని ఆలయ అర్చకులు, వేదపండితులు సంకల్ప పఠనం చేసారు. పుణ్యాహవచనం, చండీశ్వర పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. బ్రహ్మోత్స వముల సృష్టికర్త అయిన బ్రహ్మదేవుని ఆధ్వర్యం లో శివపరివార దేవతలలో ఒకరైన చండీశ్వరునీ నాయకత్వంలో నిర్వహించ బడతాయని పండితులు వేదవటనం చేసారు. కంకణధారణ,



ఋుత్వీగరనమ్ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయప్రాంగణములోని నిర్ణీత ప్రదేశమునుంచి మట్టిని సేకరించి యాగశాలకు తీసుకవచ్చి మృత్సం గ్రహణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మట్టిని 9 పాలికలలో నింపి దాంట్లో నవధాన్యాలను పోసి, గంగాజలాన్నిపోసి మొలకెత్తించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అంకురారోపణా కార్యక్రమానికి చంద్రుడు అధిపతి, శుక్ల పక్ష చంద్రునివలె పాలికలలోని నవధాన్యాలు నిండుగా మొలకెత్తి దినదినాభివృద్ధి జరగాలని ప్రార్థించారు. తదుపరి ధ్వజారోహణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణములో ప్రధాన ధ్వజస్తంభంమీద పతాక ఆవిష్కరణ చేయటమే ఈ ధ్వజారోహణ కార్య క్రమమని భక్తులకు వివరించారు. నూతనవస్త్రం మీద పరమశివుని వాహనమైన సంధీశ్వరుని చిత్రీకరించి ఈ పటాన్ని మాలుతో చేసిన ప్రత్యేక తాడుతో సిద్ధంచేసి మేళతాలంలతో ధ్వజపటాన్ని ధ్వజస్తంభం వరకు తెచ్చి చండీశ్వరస్వామి సమక్షములో పూజాధికాలు నిర్వహించి డోలు, వాయిద్యాలతో శాస్త్రోక్తంగా భేరీపూజను జరిపి, నాధస్వరంపై ఆయా రాగాల ఆలాపణతో సమస్త దేవీదేవతలను బ్రహ్మోత్స వాలకు ఆహ్వానించి తదుపరి ధ్వజ పటాన్ని ధ్వజస్తంభంపై ఏగుర వేసారు. ధ్వజస్తంభం మీద ఎగిరే ఈ సందిపతాకమే సకల దేవతలకు యక్ష, గంధర్వ గణాలకు ఆహ్వానము అని వివరించారు. ఈ ఆహ్వానముతో విచ్చేసిన దేవీ దేవతలందరికి ఆలయ ప్రాంగణములో నిర్ణీతస్థలాలు కేటా యించి రోజూ శాస్త్రప్రకారంగా నివేధన సమర్పిస్తామని దేవీదేవతలంతా ఆలయ ప్రాంగణము లోనే ఉండి శివపార్వతుల కళ్యాణమహోత్సవ కార్య క్రమాలన్నీ తిలకిస్తారని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయని వివరించారు. శ్రీస్వయంభూ శివలింగము నకు పంచామృత అభిషేకములు, భిల్వార్చనలు, హారతులు, విశేష పూజా కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ పెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణు వర్ధన శర్మ, శివధనంజయశర్మ, భానుకిరణ్ శర్మ, సాయిమహేశ్ శర్మ, ధర్మకర్తలు వరగాని నాగరాజా, రామ వైదులు, రాజారావు, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, అంజిరెడ్డి, రామారావు, వెంకటనారాయణ, రామకృష్ణ, రవీంధ్రరెడ్డి, దేవమణి, యలమంద, లక్ష్మా, కూర్రెడ్డి కొండారెడ్డి, లంకెల వర్సింహారెడ్డితో పాటు జాతరకమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## మహాశివరాత్రి ఉత్సవాలకి ముస్తాబైన భీమలింగేశ్వర ఆలయం

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**



నేడు జరిగే మహాశివరాత్రి సందర్భం గా హుజూర్నగర్ పట్టణం లోని పార్వతీ సమేత భీమలింగేశ్వర స్వామి ఆలయం ను సర్వ సుందరంగా అలంకరిం చి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో తెల్లవారు జామున 5 గంటల నుంచి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించ డం జరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ, కార్యనిర్వహ ణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. శివరాత్రి కార్యక్రమం లో భాగంగా స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషే కం, గణపతి పూజ, పుణ్యాహ వచనం, రక్షాబంధనం, రుత్వి కరణ తో పాటు భక్తుల చేత ప్రత్యేక అభిషేకాలు నిర్వహించ డం జరుగుతుందని తెలిపారు. ఆలయ అర్చకుడు రెంటాల శ్రీనివాస శర్మ దేవులపల్లి సుబ్ర హ్మణ్య శర్మ ల ఆధ్వర్యం లో రాత్రి 11 గంటల లింగోద్భవ సమయంలో స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషే కం, అనంతరం ఒంటి గంటకు స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శివరాత్రి ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్య క్రమాలను విజయవంతం చేయాలని కోరారు

# కాకతీయుల చరిత్రకు నిలువెత్తు సాక్ష్యం...... పొనుగోడు త్రిలింగేశ్వరాలయం......

### శివరాత్రికి ముస్తాబైన గరిడేపల్లి శివాలయాలు

### త్రిలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

### కీతవారిగూడెం, గరిడేపల్లి శివాలయాల్లో జ్వాలా తోరణం

### పొనుగోడు లో ముగ్గుల పోటీలు

**గరిడేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** శివరాత్రి పర్వదినం సందర్భంగా గరిడేపల్లి మండలంలో ఉత్సవాలకు శివాలయాలు సిద్ధమయ్యాయి. మండలంలోని గరిడేపల్లి, పొనుగోడు, కీతవారిగూడెం గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో భక్తులకు అవసరమైన వసతులను కల్పించారు. పొనుగోడు లో ఉన్న చారిత్రాత్మకమైన త్రిల్లింగేశ్వరాలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. కాకతీయుల నాటి కాలంలో నిర్మించిన శివాలయాల్లో పొనుగోడు గ్రామంలో నిర్మించిన లింగేశ్వరాలయం ఒకటి. కాకతీయులు శివాలయాలు నిర్మించడంలో భాగంగా సూర్యాపేట మండలం పిల్లలమర్రి, నాగులపాటి అన్నారం, సోమప్ప గ్రామాల్లో నిర్మించిన శివాలయాలతో పాటు పొనుగోడులో ప్రత్యేకంగా మూడు శివలింగాలతో కూడిన త్రిలింగేశ్వ రాలయాన్ని నిర్మించినట్లు ఆనవాళ్ల ఉన్నాయి. కాకతీయులు నిర్మించినట్లుగా ఆనవాళ్లు ఉన్నాయి. భారతదేశ సంప్రదాయ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యంగా పొనుగోడు త్రిలింగేశ్వరాలయం నిలిచిందనడంలో అతియోశక్తి కాదు. ఈ ఆలయంలో మూడు శివలింగాలు మధ్యలో ఒక మండపం ఉంది. ఈ మండపంలో నిలబడి చూస్తే మూడు వైపులా శివలింగాలు భక్తులకు దర్శనమిస్తాయి. దేవాలయం మధ్యలో ఉన్న ఈ మండపం మధ్య భాగం నుంచి మూడు వైపులా ఏర్పాటు చేసిన శివలింగాలు సమాన దూరంలో ఉండటం విశేషం. అంతేకాక ఎంతో పురాతనమైన చరిత్ర గలిగిన ఈ ఆలయంలో కాకతీయ రాజుల కాలంలో నిర్మించినట్లుగా నిర్మాణపు అవశేషాలు ఉండటం విశేషం. ఎంతో ప్రతిష్టాత్మకమైన గుర్తింపు ఉన్న ఈ త్రిలింగేశ్వర ఆలయం ప్రతి ఏడాది శివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఉత్సవాలను నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. ఒకే ఆలయంలో మూడు శివలింగాలు ఉన్న దేవాలయం తెలంగాణ రాష్ట్రంలో మరెక్కడ లేదని గ్రామానికి చెందిన వృద్ధులు చెప్పడం గమనార్హం. ఈ ఆలయానికి సంబంధించిన పూర్వపు వైభవాన్ని కొంతమంది గ్రామానికి చెందిన వృద్ధులు వివరిస్తున్నప్పుడు అనేకమైన విశేషాలు కనిపిస్తున్నాయి. గత వందేళ్లుగా ఇప్పటివరకు మరి ఏ ప్రాంతంలో కూడా ఇలాంటి మూడు శివలింగాలు ఉన్న త్రిలింగేశ్వర ఆలయం ఉన్నట్లు సమాచారం లేదని వృద్ధులు పేర్కొన్నారు. అలాంటి చారిత్రాత్మక కలిగిన ఆలయం కొంతకాలం వైభవానికి దూరమైంది. ఆలయ చరిత్రను దృష్టిలో పెట్టుకుని గ్రామంలోని పెద్దలు వృద్ధులు యువకులు ముందుకు వచ్చి శివాలయాన్ని తీర్చిదిద్ది ప్రతి ఏడాది శివరాత్రి ఉత్సవాలను నిర్వహించటం ప్రారంభించారు. గత 30 ఏళ్లుగా నిర్విరామముగా పొనుగోడు త్రిలింగేశ్వర ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు, శివరాత్రి రోజు స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. శివరాత్రి పర్వదినం రోజు గతంలో ఈ త్రిల్లింగేశ్వర దేవాలయానికి ఒక పొనుగోడు గ్రామం నుంచి కాకుండా చుట్టుపక్కల ఉన్న పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజలు నిర్వహించేవారు. ప్రస్తుతం పలు గ్రామాల్లో శివాలయాలను నెలకొల్పినప్పటికీ, పొనుగుడులోని ఈ చారిత్రాత్మకమైన పురాతనమైన త్రిలింగేశ్వర ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు నేటికీ తరలిరావడం విశేషం. ఈ ఏడాది కూడా శివరాత్రి ఉత్సవాలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. ఈ ఉత్సవాల సందర్భంగా పొనుగోడులో ఆలయ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇక కీతవారిగూడెంలో గ్రామస్తుల సహకారంతో నిర్మించిన శివాలయం, గరిడేపల్లి లో నిర్మించిన శివాలయంలో శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. శివరాత్రి పర్వదినం రోజు స్వామివారి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జ్వాలా తోరణాన్ని భక్తులతో కలిసి నిర్వహిస్తారు.







## భక్తులకు ఇబ్బందులు లేకుండా వసతులు..

### : పొనుగోడు ఆలయ చైర్మన్ కుక్కడపు శ్రీనివాస్



పొనుగుడులోని చారిత్రాత్మక త్రిలింగేశ్వరాలయంలో శివరాత్రి పర్వదినాన్ని సందర్భంగా పురస్కరించుకొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన వసతులను కల్పించినట్లు త్రిలింగేశ్వర దేవాలయం చైర్మన్ కుక్కడపు శ్రీనివాస్ తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం గ్రామ సర్పంచి, ఇతర ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకుల, గ్రామ పెద్దలు, యువకుల సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం అనేకమంది దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహకారాన్ని అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శివరాత్రి పండుగ సాయంత్రం స్వామివారి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని చుట్టుపక్కల అనేక మండలాల నుంచి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తున్నారని, చారిత్రాత్మకమైన ప్రసిద్ధిగాంచిన ఈ ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగానే ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేసినట్లు ఆయన వివరించారు.




# ఆలేరు ప్రజల ఆశీర్వాదంతో విజయం

**. ఆలేరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

ప్రజల ఆశీర్వాదంతోనే విజయం సాధించామని ఆలేరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే ప్రజలను ఆకర్షించాయని, వారి ఆదరాభిమానాలతోనే ఆలేరు, యాదగిరిగుట్ట పురపాలక చైర్మన్ పీఠాలను కైవసం చేసుకున్నామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని ఇందిరా కాంగ్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత పదేళ్లలో జరగని అభివృద్ధిని కేవలం రెండేళ్లలోనే చేసి చూపించామని తెలిపారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో పారిశుద్ధం, మురుగు కాలువల



నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజల కోరిక మేరకు పాత మున్సిపల్ భవన స్థలంలోనే నూతన భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆలేరు రెవెన్యూ డివిజన్ అంశాన్ని ఇప్పటికే రెండు సార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలోనే అనుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పురపాలక ఎన్నికల్లో ఓడిన కాంగ్రెస్ అభ్యర్థులకు పార్టీ అండగా ఉంటుందని, భవిష్యత్తులో నామినేటెడ్ పదవుల్లో వారికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం




ఓడిన అభ్యర్థుల ఇళ్లకు వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాచిపట్ల మదర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, సాగర్ రెడ్డి, మాజి ఎంపీటీసీ అరె ప్రశాంత్, తలపల్లి మహేష్, ముదిగొండ శ్రీకాంత్, పొరల సతీష్, వట్టిపల్లి శ్రీనివాస్, కుళ్ళ సిద్దులు, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ వార్డు అభివృద్ధి కోసమే నామినేషన్ ఉపసంహరణ

.. మూడు కోట్లు తీసుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధం .. వార్డు అభివృద్ధి, రోడ్డు బాధితులకు 41 షాపుల కేటాయింపు హామీ ఇచ్చారు .. ఇంటింటికి వెళ్లి వివరణ ఇచ్చుకుంటానన్న బి ఆర్ఎస్ నేత ఆవుల సాయి

రాజాపేట(యాదగిరిగుట్ట), ఫిబ్రవరి 14 : ప్రభాతవాయ్తాదగిరిగుట్ట పదవ వార్డు అభివృద్ధి తోపాటు శ్రీ స్వామివారి పాదాల నుంచి ఆర్యవైశ్య సత్రం వరకు రోడ్డు బాధితులకు పునర్ ఉపాధి కింద 41 షాపులు కేటాయిస్తామని పెద్దలు హామీ ఇచ్చిన మేరకు మాత్రమే మున్సిపల్ ఎన్నికలలో నామినేషన్ ను ఆవుల మమతా సాయి ఉపసంహరించుకోవడం జరిగిందని... ఆమె భర్త, టిఆర్ఎస్ నేత ఆవుల సాయి స్పష్టం చేశారు. నామినేషన్ ఉపసంహరణ తర్వాత ఆయన మొట్టమొదటిసారి తన వీడియో సందేశాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అది ప్రస్తుతం వైరల్ గా మారింది. మూడు కోట్ల రూపాయలు పుచ్చుకొని నామినేషన్ను ఉపసంహరించుకున్నట్లు వచ్చిన ఆరోపణలను ఆవుల సాయి ఖండించారు. ఆ విషయం నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఒకవైపు తన కుటుంబ పరిస్థితి... మరోవైపు అభివృద్ధిపై పెద్దల హామీ వల్ల మాత్రమే తాము తప్పుకున్నట్లు తెలిపారు. వార్డు ప్రజల ఆదరణ మరువలేనిది తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన పదో వార్డు ప్రజల ఆదరణ, ఆశీర్వాదం మరువలేనిదని ఆవుల సాయి అన్నారు. వార్డు ప్రజల ఆదరాభిమానాలతో గత ఏడు సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉన్నానని వివరించారు. తాను, తన వ్యక్తిత్వం ఏమిటో వార్డు ప్రజలకు తనకంటే వారికి ఎక్కువ తెలుసునని తెలిపారు. పదవ వార్డులోని ఇంటింటికి వెళ్లి తన నామినేషన్ ఉపసంహరణ పై వివరణ ఇచ్చుకుంటానని... క్షమించమని వేడుకుంటానని ఆవుల సాయి తన వీడియో పోస్టులో తెలిపారు. ఒక బిడ్డగా ఒక సోదరునిగా భావించి వార్డు ప్రజలు తనను క్షమించాలని వివరణ వదనంతో ఆవుల సాయి ఇచ్చుకున్న వివరణ ఆయన అభిమానులను కళ్ల నీళ్ల పర్యంతం చేస్తోంది.



## రాము గౌడ్ లను అభినందించిన ఎమ్మెల్యే పల్లా

**రాజేశ్వర్ రెడ్డి రాజాపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**



రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన గుడికంటి వెన్నెల రాము గౌడ్ ( ఆరే వెన్నెల, చిట్టి) లను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. జనగామ మున్సిపాలిటీలో 9వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెన్నెల రాము గౌడ్ మాట్లాడుతూ పార్టీ టికెట్ ఇచ్చి ఆదరించినందుకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారికి జనగామ టిఆర్ఎస్ పెద్దలకు గెలిపించుకున్న టిఆర్ఎస్ కార్యకర్తలు వార్డు సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి వార్డుల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జనగామ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వార్డు నాయకులు వార్డు ప్రజలు వెన్నెల రాము గౌడ్ లను పూలమాలలు శాలువలతో సత్కరించారు. సంబరాలు జరుపుకున్నారు. రాజపేట మండలానికి చెందిన ఆడపడుచు వెన్నెల గెలుపుతో సంతోషం వ్యక్తం చేస్తూ రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, టిఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, టీఆరెస్ మండల ఉపాధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, రాజపేట పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు అభినందించారు.

## నేడు పుట్టగూడెం సేవాలాల్ మహారాజ్ జయంతి

**రాజాపేట ఫిబ్రవరి 14 ప్రభాతవా**

ర్తాజాపేట మండలం పుట్టగూడెం తండాలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు, మా కుల దేవత మెరమా యాడి పండుగ చాలా ఘనంగా నిర్వహించనున్నట్లు సర్పంచ్ మూడవాత్ రాంజీ నాయక్ చౌహాన్ శనివారం తెలిపారు. రాజపేట మండల వివిధ గ్రామ పంచాయతీ తోటి సర్పంచ్లకు, ఉప సర్పంచ్ లకు ముందు గా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం మా పుట్టగూడెం తండాలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు, మా కుల దేవత మెరమా యాడి పండుగ నాడు గ్రామాన్ని సందర్శించి సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో పాల్గొనగలరని కోరారు.

## శివాలయంలో వార్షికోత్సవ పూజలు

**రాజాపేట ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**



రాజాపేట మండలంలోని చల్లూరు లో శ్రీశ్రీశ్రీ శివ శంకర పార్వతి దేవాలయంలో 18 వ వార్షికోత్సవంలో భాగంగా 2వ రోజు శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. నిత్యారాధన, దుర్గాసప్తమి, చండీ హోమము, మంత్రపుష్పము, సామూహిక కుంకుమార్చన రుద్రహోమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లూరు గ్రామ సర్పంచ్ భీమ గాని రూప బాలనరసయ్య దంపతులు ఉపసర్పంచ్ బొంత సుధాకర్ దంపతులు వార్డు సభ్యులు ,భీమగాని కవిత కృష్ణ దంపతులు ,మహేశ్వరం మాధురి సుధాకర్ దంపతులు, బైకని కావ్య కనకయ్య దంపతులు వార్డు సభ్యులు, గణపురం శ్రీకాంత్ ,గంగు రాజిరెడ్డి , బడే రాజు సొల్లేటి కవిత స్వామి మాజీ సర్పంచ్ బడే ఎల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ బింగి శ్రీనివాస్ గ్రామస్తులు మునిగడప కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి ,నరసింహారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## విజ్ఞాన, విహారయాత్రకు బయలుదేరిన విద్యార్థులు

**తుర్కపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**



కొండాపూర్ గ్రామంలోని యుపిఎస్ పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహారయాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ చదువులతో పాటు విహారయాత్రలు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా పాఠ్యాంశాలపై అవగాహన పెరుగుతుందని అన్నారు. హైదరాబాదు నగరంలోని ప్రముఖ విజ్ఞాన క్షేత్రాలను సందర్శించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తుర్కపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బునారి వెంకటేశం ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి బొత్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బొత్త రాములు 2500 రూపాయలు, గ్రామానికి చెందిన పెద్దగొల్ల కిష్టయ్య 2500 రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కుక్కుట్ల ఇస్తారి, ఏలగల వెంకటేశ్వర్లు, సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షుడు కలకుంట్ల సత్యనారాయణ, సాగర్ల బిక్షపతి ,గ్రామస్తులు పాల్గొన్నారు

## కోరుకుప్పుల దంపతులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా..



**ఆలేరు, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :**

ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ కోరుకుప్పుల కిష్టయ్య మరియు గ్రామ 10వ వార్డు సభ్యురాలు కోరుకుప్పుల సావిత్రమ్మ శనివారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ. 20 సంవత్సరాలుగా పార్టీకి సేవలందిస్తున్నామని తెలిపారు. గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు చేస్తున్న ఆరోపణలను తట్టుకోలేక మనస్తాపానికి గురై రాజీనామా చేస్తున్నామని చెప్పారు. కోమిరెడ్డి జనార్దన్ రెడ్డి కాలంలో కోఆపరేటివ్ డైరెక్టర్‌గా, నీటి సంఘం చైర్మన్‌గా పనిచేశానని కిష్టయ్య పేర్కొన్నారు. టిడిపి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరిన తరువాత కూడా పార్టీ బలోపేతానికి కృషి చేశామని తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తమకు ఎంపీటీసీగా అవకాశం ఇచ్చి గెలిపించారని గుర్తుచేశారు. అనంతరం మాజీ వైస్ ఎంపీపీగా, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పదవులు కూడా అప్పగించారని తెలిపారు. పార్టీ తమను ఎప్పుడూ మోసం చేయలేదని, అయితే కొందరి నాయకుల ప్రవర్తన వల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటినుంచి పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

## లక్ష్మ నరసింహస్వామి దేవాలయానికి స్టూల్స్ బహూకరించిన వాసవి క్లబ్

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 14 (ప్రభాత వార్త)**

అర్వపల్లి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవి కపుల్స్ క్లబ్, వాసవి కుసుమాంబ క్లబ్‌లు కలిసి 50 స్టూల్స్‌ను దేవాలయానికి బహూకరించారు. భక్తుల సౌకర్యార్థం అందించిన ఈ స్టూల్స్ దేవాలయ కార్యక్రమాల్లో భక్తులకు మరింత సౌకర్యం కల్పించనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజేందర్ రెడ్డి, వాసవి క్లబుల అధ్యక్షులు అక్కినపల్లి సంతోషి, శ్రవణ్ కుమార్ గుప్తా, రీజియన్ కార్యదర్శి




కలకోట అనిత, జిల్లా ఇన్‌చార్జి కలకోట లక్ష్మయ్య, వజ్రపు సంతోషి, శ్రీరంగం రాము, సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు. సేవాభావంతో జరిపిన ఈ విరాళం దేవాలయ అభివృద్ధికి దోహదం చేస్తుందని కార్యక్రమ నిర్వాహకులు అన్నారు.

## కర్ల రాజేష్ లాకప్ డెత్‌పై సంతాప సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరు

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 14 (ప్రభాత వార్త):**

అర్వపల్లి మండల కేంద్రంలో జరగనున్న కర్ల రాజేష్ సంతాప సభ ఏర్పాట్లపై కొమ్మాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మీస్పీ-ఎమర్పిఎస్ రాష్ట్ర నాయకుడు కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ, కోదాడకు చెందిన కర్ల రాజేష్‌ను చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి అక్రమ అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేయడంతో జరిగిన లాకప్ డెత్‌పై సంబంధిత పోలీసు అధికారి, శాఖాధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టం అందరికీ సమానమని, తప్పుచేసిన వారికి శిక్ష తప్పదని స్పష్టం చేశారు. సంతాప సభకు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. అర్వపల్లి మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, మాదిగ యువకులు-పెద్దలు, వివిధ రాజకీయ



పార్టీల నేతలు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్వాయి బాలయ్య మాదిగ, పరుశురాములు, గంగాధరి లక్ష్మీకాంత్, గంగాధరి పరుశురాములు, సూరారం సైదులు, సూరారపు శీను, సూరారం రవి, సూరారపు వెంకన్న, సూరారం తేజ, స్వామి, సాయికుమార్, శ్యామల నర్సమ్మ, జ్యోతి, జాషువన్ తదితరులు పాల్గొన్నారు.




## సౌనమ్మ గుడి నుండి మల్లన్న గుడి వరకు రోడ్డు గుంతలు పూడ్చిన సర్పంచ్



**నూతనకల్.. ఫిబ్రవరి 14 ప్రభాతవార్త..**

మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో సౌనమ్మ గుడి నుండి మల్లన్న గుడి వద్దకు వెళ్లే మట్టి దారి ఇటీవల గుంతలు ఏర్పడి భక్తులకు ఇబ్బందిగా మారింది. మల్లన్న పండుగ సందర్భంగా గుడికి వచ్చే భక్తుల రాకపోకలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు గ్రామ సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ లు శనివారం వెంటనే స్పందించారు. సర్పంచ్ టక్టర్లతో మట్టిని తొలగించి గుంతలను మట్టితో పూడ్చి, దారిని సరిచేశారు. డోజర్ సహాయంతో పోసిన మట్టిని సమతలంగా మార్చారు. దీంతో పండుగ రోజున భక్తులు సౌకర్యంగా గుడికి చేరుకునేలా ఏర్పాట్లు పూర్తయ్యాయి. గ్రామ ప్రజలు సర్పంచ్ తక్షణ చర్యను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి ఉత్తమ్ మార్క్.. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కైవసం

**:జిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 14 (ప్రభాత వార్త)**

:సూర్యాపేట జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నమోదుచేసిన ఘన విజయం ప్రజల నమ్మకానికి ప్రతీకగా నిలిచిందని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి అన్నారు. జిల్లా మొత్తం ఐదు మున్సిపాలిటీలలో నాలుగింటిలో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యంతో గెలవడం చారిత్రాత్మక ఫలితమని ఆమె పేర్కొన్నారు. ఈ విజయానికి రాష్ట్ర మంత్రి నల్లమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి దూరదృష్టి నాయకత్వం, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఆయన చేసిన పర్యవేక్షణ, బూత్ స్థాయి సమన్వయం, కార్యకర్తలతో నేరుగా కొనసాగించిన అనుసంధానం ప్రధాన కారణమని డా. రేఖ వివరించారు. "ఉత్తమ్ మార్క్" సూర్యాపేటలో మరోసారి ప్రతిఫలించిందని ఆమె స్పష్టం చేశారు. అలాగే జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చురుకైన పాత్ర, పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకురావడం, అభ్యర్థులతో సమన్వయం, క్షేత్రస్థాయి ప్రచారం వంటి అంశాలు విజయానికి తోడ్పడ్డాయని పేర్కొన్నారు. జిల్లా నాయకులు పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, తండు శ్రీనివాస్ యాదవ్, దామోదర్ రెడ్డి సేవా వారసత్వం, సర్వోత్తం రెడ్డి, వేణా రెడ్డి, పోతు భాస్కర్ సహకారం!!ఇవి అన్నీ కాంగ్రెస్ బలోపేతానికి ప్రేరణగా నిలిచాయని ఆమె అభినందించారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రజా పాలన,





సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు పట్టణ ఓటర్లను ఆకట్టుకున్నాయని అన్నారు. మహిళా సంక్షేమం, పేదల అభ్యున్నతి పట్ల ప్రభుత్వ కట్టుబాటు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిందని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన దిశా నిర్దేశం కూడా ఈ విజయానికి దోహదపడిందన్నారు. సూర్యాపేట జిల్లా ప్రజలు కాంగ్రెస్‌పై ఉంచిన విశ్వాసానికి, విజయం సాధించిన అభ్యర్థులకు డా. రేఖ బోయలపల్లి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ విజయంతో రాష్ట్రంలో కాంగ్రెస్ మరిన్ని విజయాలకు నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తిమ్మాపురం గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్ బహుకరన

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 14(ప్రభాత వార్త):**



తిమ్మాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ కొణతం శ్రీనివాస్ రెడ్డి తమ తల్లిదండ్రులు కొణతం రాధమ్మ - సత్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం 80 వేల రూపాయల విలువైన బాడీ ఫ్రీజర్‌ను గ్రామ పంచాయతీకి విరాళంగా అందించారు. గ్రామ ప్రజలు దీనిని జాగ్రత్తగా, ఉచితంగా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గవర్నర్ రేపలా మదన్మోహన్, వైస్ గవర్నర్ సతీష్ కుమార్ కోడె, మల్లా రెడ్డి, జానకిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, గ్రామ సర్పంచ్ ఇందిరా సోమరాజు, ఉప సర్పంచ్ దేశిది సందీప్ రెడ్డి, అలాగే గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వక్తలు తమ ప్రసంగంలో కొణతం శ్రీనివాస్ రెడ్డి దాతృత్వాన్ని ప్రశంసిస్తూ, గ్రామానికి ఆదర్శంగా నిలిచే సేవ అని అభినందించారు.

## సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలి

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 14,(ప్రభాత వార్త)**



సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలని పీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. సమాజంలో సింహభాగం ఉన్న బీసీలకు వైస్ చైర్మన్ పదవి కేటాయించేలా చొరవ తీసుకోవాలని టిపిసిసి, జిల్లా కాంగ్రెస్ కమిటీలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం శాసన సభలో బీసీ లకు 42శాతం కల్పిస్తూ శాసన సభ తీర్మానం చేసి బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం సామాజిక న్యాయం కల్పించేలా రాష్ట్ర వ్యాప్తంగా బీసీ లకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల్లో సముచిత ప్రాధాన్యత కల్పించాలని అన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు పేరూరు శివాలయం ముస్తాబు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:**



శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా అనుముల మండలం పేరూరు గ్రామంలోని స్వయంభు సోమేశ్వర స్వామి దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శివరాత్రి జాతర పోస్టర్లను శనివారం ఆలయ కమిటీ నిర్వాహకులు విడుదల చేశారు. ఈనెల 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందులో భాగంగా 15వ తేదీన రాత్రి జాగరణ, 16న స్వామి వారి కళ్యాణం, 18న అగ్నిగుండాలు ముగింపు వేడుకలు నిర్వహించనున్నారు. రెండు రోజులపాటు మహా అన్నదాన కార్యక్రమం, ఆర్కెస్ట్రా వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు, 15, 16, 17 తేదీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నారు. శివరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడు రోజులపాటు జరిగే జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేరూరు దేవస్థానం కమిటీ చైర్మన్ లెక్కల కొండారెడ్డి కోరారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**మద్దిరాల ఫిబ్రవరి 14 ప్రభాత వార్త**

: మహబూబాద్ జిల్లా మరిపెడ బంగ్లా మండలం రాంపురం గ్రామానికి చెందిన అలువాల యాదగిరి అనే వ్యక్తి తన సొంత ట్రాక్టర్ గిబి26దీ2458తో పాలేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మండల పరిధిలోని ముకుందపురం గ్రామం వద్ద ఉదయం 9 గంటలకు ఎస్ ఐ వీరన్న పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడునని అన్నారు.

# బృందావన్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 14(ప్రభాత వార్త)**





మండలం ఎలగిరి గ్రామపంచాయతీ పరిధిలోని బృందావన్ లేబరేటరీ పరిశ్రమలో శుక్రవారం రాత్రి రియాక్టర్లు పేలి భారీగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. భారీ శబ్దంతో రియాక్టర్ పేలడం. భారీ శబ్దంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు భూకంపం వచ్చిందేమో అన్నంత భయంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగెత్తారు. పేలుడి దాటికి పరిశ్రమలోని రెండు బ్లాకులు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాత్రి సమయంలో కార్మికులు షిఫ్టులు మారే సమయంలో సంభవించిన ఈ పేలుడు వల్ల పరిశ్రమలో పనిచేసే కార్మికులు పలువురు స్వల్ప గాయాలతో బయటపడ్డారని ప్రాథమిక సమాచారం. గాయపడిన కార్మికులను పరిశ్రమ యాజమాన్యం హుటాహుటిన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. రియాక్టర్ పేలుడు దాటికి మండలంలోని ఎల్లగిరి, ఎల్లం బావి, కొయ్యలగూడెం, ధర్మోజి గూడెం, పోచంపల్లి, దోతిగూడెం, అంతమ్మ గూడెం, జిర్కపల్లి ,భీమనపల్లి తదితర సమీప గ్రామాల్లో ప్రజలు భూకంపం వచ్చిందన్న భయాందోళనకు గురయ్యారు. రియాక్టర్ పేలిన వెంటనే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో మంటలు పరిశ్రమ వ్యాప్తంగా రెండు బ్లాకులకు పూర్తిగా అంటుకొని కాలిపోయి ధ్వంసం అయ్యాయి. దీంతో పరిశ్రమకు భారీ మొత్తంలో ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. రసాయన పరిశ్రమలో వినియోగించే దహనశీల రసాయనాల విషయాల్లో తగిన భద్రత ప్రమాణాలు పాటించకపోవడం, యంత్రాంగం నిర్లక్ష్యం ఇవన్నీ ప్రమాదాలకు ప్రధాన కారణంగా నిపుణులు పేర్కొంటున్నారు. కొన్నిసార్లు రియాక్టర్లలో ఒత్తిడి పెరగడం, గ్యాస్ లీకేజీలు, షార్ట్ సర్క్యూట్ లు కూడా అగ్ని ప్రమాదాలకు దారి తీసినట్లుగా అధికారులు చెబుతున్నారు. మండల పరిధిలోని ఇండస్ట్రియల్ జోన్ లో గతంలో జరిగిన ఘటనలో పలు కార్మికులు గాయపడగా కొన్నిచోట్ల ప్రాణనాష్టం కూడా సంభవించింది. పరిశ్రమల అధికారుల నిర్లక్ష్యంతోనే తరచుగా ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, తమకు ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం పొంచి ఉందో అన్న భయాందోళన సమీప గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం.. బీమా సొమ్మును పొందడానికి యాజమాన్యం కుట్ర పండిందన్న అనుమానాలు ఈ ప్రాంత ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలో జరిగిన ప్రమాద విషయం తెలిసిన వెంటనే పలువురు పరిశ్రమల శాఖ అధికారులు చేరుకొని జరిగిన ప్రమాద వివరాలను సేకరిస్తున్నట్లుగా తెలియ వచ్చింది.అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలి సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ డిమాండ్ఎల్లగిరి గ్రామపంచాయతీ పరిధిలోని బృందావన్ రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాద విషయంపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో దర్యాప్తు జరిగి ప్రమాద వివరాలను బహిర్గతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశ్రమలో అగ్నిప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలుసుకున్న వెంటనే సిఐటి నాయకులతో కలిసి ఆయన శనివారం పరిశ్రమను సందర్శించారు ప్రమాద వివరాలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలో జరిగిన ప్రమాదాలపై ప్రమాద సంఘటన వివరాలను బయటకు తెలియకుండా గోప్యంగా ఉంచుతూ అధికారులు తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తున్నారని, అసలు ప్రమాదానికి కారణాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. బృందావన పరిశ్రమలో రెండు బ్లాకులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని శిథిలాల కింద ఏమైనా కార్మికులు చిక్కుకున్నారా, ఆ సమయంలో డ్యూటీలో ఉన్న సిబ్బంది వివరాలను బయటకు తెలియపరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం, డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేశం, సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి. పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## చౌటుప్పల్ వార్త



## వీరసైనీకులు నిత్య ప్రేరణ దాయకం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 14(ప్రభాత వార్త)**




పుల్వామా దాడిలో రక్తసిక్తమై అసువులు బాసిన వీర వీర జవాన్ల ఆశయాలు నేటి తరానికి నిత్య ప్రేరణదాయకమని బజరంగ్దళ్ జిల్లా కో కన్వీనర్ గోగు రవి అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర జవాన్ల దివాస్ కార్యక్రమం నిర్వహించారు. దేశరక్షణలో అసువులు బాసిన వీర జవాన్లకు స్మరిస్తూ స్థానిక రామాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ వెళ్లి అమరులైన వీర సైనీకుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ గోగు రవి, నగర కన్వీనర్ చింతల హేమంత్, నగర గోరక్ష ప్రముఖ్ గుండెబోయిన వివేక్, నాగేల్లి సందీప్,ఈమ్మడి ఈశ్వర్, బొబ్బిళ్ల సాయి, నరేష్ బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పసుల స్వప్నకు వృక్షశాస్త్ర విభాగంలో డాక్టర్ రేట్

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:**

అనుముల మండలం పేరూరు గ్రామానికి చెందిన పసుల పురుషోత్తం భార్య పసుల స్వప్న వృక్షశాస్త్ర విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. రాజస్థాన్ రాష్ట్రంలోని శ్రీ జగదీష్ ప్రసాద్ జబర్మల్ తిబ్రేవాలా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. డాక్టర్ దినేష్ కుమార్ సింగ్ పర్యవేక్షణలో ఏ స్టడీ ఆన్ స్పెషల్ స్పీసిస్ అవైలబుల్ ఇన్ నేచర్ అండ్ దేర్ ఇంపాక్ట్ ఆన్ డిక్రీజింగ్ ఎయిర్ పొల్యూటెన్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన నిర్వహించి డాక్టర్ పట్టాను సాధించారు. డాక్టరేట్ రావడం పట్ల స్వప్న సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తన కుటుంబ సభ్యులు మరియు తోటి అధ్యాపకుల ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్థానిక సంస్థలలో మాజీ ప్రజాప్రతినిధులు గా పనిచేసిన వారికి పెన్షన్ ఏర్పాటు చేయాలి

**ఆత్మకూర్ యం ఫిబ్రవరి 14 ప్రభాత వార్త.**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలలో మాజీ ప్రజాప్రతినిధులు గా పనిచేసిన చాలా మంది పేద కుటుంబాలు వెళ్లలేని పరిస్థితిలో ఉన్న వారందరికీ పెన్షన్ అమలు చేయాలని మాజీ జెడ్పిటిసి ప్రతి కంఠం పూర్ణచంద్ర రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో గ్రామానికి సేవ చేసిన సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎంపీపీగా సేవలు చేసిన వారందరికీ పెన్షన్ వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు ఎరుకల స్వామి బిక్షమ్మ పిచ్చమ్మ యాసబుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## 45వ తెలంగాణ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ ప్రారంభం



**బొమ్మలరామారం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర 45వ రాష్ట్ర స్థాయి షూటింగ్ బల్ సబ్ జూనియర్స్ బాలికల పోటీలను శనివారం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో స్థానిక సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని 22 జిల్లాల నుండి సుమారుగా 600 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. మండల జడ్.పి.హెచ్.ఎస్ లో రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభించడం గొప్ప విషయమని గ్రామం తరపున విద్యార్థులకు సహక సహకారాలు అందిస్తామని గ్రామ సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. పోటీల నిర్వహణకు పదివేల రూపాయల ఆర్థిక సాయం స్థానిక సర్పంచ్ అందజేశారు ఉప సర్పంచ్ ఎలబోయిన జంగయ్య 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. క్రీడల్లో మొదటి బహుమతి గెలుపొందిన జట్టుకు సర్పంచ్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ద్వితీయ బహుమతి పొందిన వారికి 2000 రూపాయలు ఇస్తామని స్థానిక సర్పంచ్ తెలిపారు... ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఐలయ్య. ఉపాధ్యక్షులు గోపాల్. యాదయ్య. యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రెటరీ మానస. తెలంగాణ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొలాగౌని వెంకటేష్ గౌడ్. స్థానిక వార్డు సభ్యులు బండి సంధ్యా నవీన్ గౌడ్. పండుగ రామకృష్ణ. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాదుల ప్రవీణ్. బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కుక్కదువ్వ ఉపేందర్. కాంగ్రెస్ యువ నాయకులు మైలారం ఈశ్వర్. బిజెపి నాయకులు భీమ్ రాజ్. మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శివ భక్తులకు అన్న ప్రసాదం బిక్ష



**ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 14 ప్రభాత వార్త.**

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో శివ దీక్షలు నిర్వహించి యాత్రలకు వెళ్లి వచ్చిన శివ భక్తులకు శుక్రవారం నాడు మురారి శెట్టి స్వాతి సందీప్ గుప్తా ఆధ్వర్యంలో అన్న ప్రసాదం భిక్ష నిర్వహించారు. వారికి శివుడు అన్ని రకాలుగా అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో శివ భక్తులు సుడి నర్సిరెడ్డి శ్రీశైలం సాయి రెడ్డి భాగ్యలక్ష్మి మ్ర శ్యాము విజయ్ ఉపేందర్ వెంకటేష్ సాయి వనం రాజు సంతు మనమ్మ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ కార్మికుడి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**అడ్డగూడూరు,ఫిబ్రవరి 14 ప్రభాత:వార్త**



అడ్డగూడూరు గ్రామ పంచాయతీ కార్మికుడు బోడ చంద్రయ్య ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ సందర్భంగా అడ్డగూడూరు సర్పంచ్ పూజారి వనజ సైదులు గౌడ్ శనివారం మృతుడి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తక్షణమే రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామ పంచాయతీ తరఫున కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్, కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు గజ్జెల్లి రవి, పయ్యావుల వెన్నెల రమేష్, తుప్పతి జ్యోతిమల్లయ్య, బాలెంల సురేష్, పూలపెల్లి రాజు, గ్రామస్థులు బైరెడ్డి నర్సిరెడ్డి, దాసరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు బత్తిని రాములు

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :



ప్రజా రైతాంగ ఉద్యమాలతో ఆదర్శ కమ్యూని స్టు నాయకుడిగా దివంగత బత్తిని రాములు జీవితం గడి పారని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లే.వెంకటరెడ్డి అన్నారు. శనివారం దివంగత బత్తిని రాములు 27వ వర్ధంతి సందర్భంగా హుజూర్ నగర్ పట్టణ పార్టీ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నియోజకవర్గ డివిజన్ కార్యదర్శి గా, వ్యవసాయ కార్మి క సంఘం రాష్ట్ర నాయకుని గా పేద వ్యవసాయ కార్మికుల పక్షా న పోరాడిన గొప్ప నాయకుడు రాము లు అన్నారు. పేద కుటుంబంలో పుట్టి ప్రజల కోసం నిలబడి నిరంతర పోరాటాలు చేసిన నాయకుడని కొనియాడా రు. నేటి యువతరం ఆయన ను ఆదర్శంగా తీసుకొని పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం శ్రీను, దుగ్గి బ్రహ్మం, వట్టేపు సైదులు మండ ల కార్యదర్శి పోసన బో యిన హుస్సేన్, నాయకులు తురక వీరయ్య, రేపాకుల మురళి చ్నిన్న వీరమల్లు, ప్నాశ వెంకటనారాయణ, పిట్టల నాగే శ్వర రావు, రేపాకుల వీరస్వామి పంగ వెంకటి,పాశం వీర బాబు ఇంటి తిరపయ్య, శీలం సాంబ య్య, గుగ్గిల్ల నర సింహారావు, బుద్ధి ప్రియాంక, వినోద్, నర సింహా రావు, బత్తిని అక్కమ్మ, బత్తిని సోమయ్య, బత్తిని శ్రీను, విజయ్ పాల్గొన్నారు.

## పుల్వామా అమరవీరులకు ఘన నివాళులు

నేరేడుచర్ల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు శనివారం నేరేడుచర్ల లో నిప్రధాన కూడలి వద్ద బీసీ హక్కుల సాధన సమితి , ఎంఆర్ పి ఎస్ఆధ్వర్యంలోఘనంగానివాళులర్పించారు , ఈ సందర్భంగా అమరవీల చిత్రపటాలకు పూలమాలు వేసిన వాళ్ల అర్పించారు అనంతరం బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఎంఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ కుమార్ లు మాట్లాడుతూ పుల్వామా ఉగ్రదాడిలో 40 మంది భారత వీర జవాన్లు దేశం కోసం ప్రాణం అర్పించి ఆరు సంవత్సరాలయిందని అణు వణువునా దేశభక్తిని గుండెల నిండా ఈ దేశం మీద ప్రేమను నింపుకొని పుల్వామా దాడిలో అమరుడైన వీర సైనికులకు యావత్తు దేశం జోహార్ లు అర్పిస్తుందని మీ త్యాగం వృధా కాదని మీ ఆశయం ఆగిపోదు అని మీ వెంటే యావత్ భారత్ జాతి నిలబడి సాల్యూట్ చేస్తుందనిఅన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను అడ్వకేట్ చిత్రం విశ్వనాథ్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాసా పల్లయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ ప్రజా సంఘాల నాయకులు గుత్త అనిల్ కుమార్ ఉల్లెందుల దుర్గయ్య, కొండా పుట్టయ్య పాల్గొన్నారు

## కస్తూర్బా బాలికల కళాశాలలో అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

**చింతలపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 14:** మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల కళాశాలలో కామన్ లా అడ్మిషన్ టెస్ట్ తరగతులను బోధించుటకు అనుభవజ్ఞులైన అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ని శనివారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ తరగతు లను ప్రతి శని ఆదివారాలలో గంటల వారిగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. బోధనకు గాను తగిన పారితోషకం ఇస్తామని తెలిపారు. ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని, అదేవిధంగా మరింత సమాచారం కొరకు 8639842487 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు. స్వీపర్ పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానంమండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో మహిళా స్వీపర్ 1, పోస్ట్ కు ఏడవ తరగతి వరకు చదివిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి గలవారు దరఖాస్తులను ఎంఆర్సి నందు సమర్పించాలని తెలిపారు.

## సోమప్పలో వైభవంగా ప్రారంభమైన మహాశివరాత్రి మహోత్సవాలు

నేరేడుచర్ల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం లోని చారిత్రాత్మకమైన సోమప్ప దేవాలయం లో మహాశివరాత్రి మహోత్స వాల సందర్భంగా శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా వైభవంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు,



ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసా శాస్త్రీ, వేద పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో సుప్రభాతము, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, మహా లింగార్చన, నవగ్రహ హోమము, రుద్రహోమము తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు, ఈనెల 15న మహాశివరాత్రి సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా నలుమూలల నుండి వచ్చే వేలాదిమంది భక్తుల ఏర్పాట్లను ఆలయ కమిటీ పూర్తి చేశారు, భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఉత్సవ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు, ఈ పూజా కార్యక్రమాలలో ఎస్ ఐ రవీందర్, సోమప్ప ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, పులిజాల వెంకటరమణారావు తదితరులు పాల్గొన్నారు

## ముత్యాలమ్మ తల్లికి మొక్కులు



**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాత వార్త:** మున్సిపల్ ఎన్నికల్లో ఐదవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొందిన ఎరగాని సుష్మ మురళి శనివారం వార్డు పరిధిలోని ముత్యాలమ్మ తల్లి కి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐ ఎన్ టి యూ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో హుజూర్ న గర్ 5వ వార్డుతో పాటు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జెండాలతో మోటార్ సైకిల్ లతో భారీ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా యరగాని నాగన్న గౌడ్ దంపతులతో పాటు కౌన్సిలర్ ఎరగాని సుష్మ మురళి దంపతుల ను పూల మాలలు శాలువాల తో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మహమ్మద్ మన్సూర్ అలీ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు యరగాని శ్రీనివాస్ గౌడ్,బూత్ సభ్యులు యల్లయ్య శీలం సైదులు, సోము శ్రీనివాస్ రెడ్డి, యరగాని సత్యం,సురేష్, పిట్టల రవి మద్దం పవన్, శీలం నవీన్ ములకలపల్లి టోని, మా మిడి వీరబాబు, శీలం రాంబా బు తురక విక్రం, జి సాయి షేక్ మంజూర్ అహ్మద్ స్థానిక వార్డు మహిళలు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలు సాధించాలి

**గరిడేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** అమరుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్క కమ్యూనిస్టు కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు అన్నారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో సీనియర్ సిపిఎం నాయకులు స్వర్గీయ బత్తిని రాములు 27వ వర్ధంతి సందర్భంగా శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతానికి కృషిచేసి అమరులైన నాయకుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. స్వర్గీయ బత్తిని రాములు ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం, పేదల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. రాములు హుజూర్నగర్ సిపిఎం డివిజన్ కార్యదర్శిగా, ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ సభ్యులుగా పని చేశారని తెలిపారు. గరిడేపల్లి మండలంలోని పొనుగోడు, కోదండ రామపురం, వెలిదండ, కుతుబిషాపురం గ్రామాల్లో ఆనాటి కమ్యూనిస్టు నేతలు అందే నరసయ్య, సుందరి బసవయ్యలతో సమానంగా పనిచేస్తూ పోరాటాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం సతీష్ వాస వరకు పోరాడిన వ్యక్తి రాములు అని కొనియాడారు. మొదట పొను గుడులో ఉన్న స్థూపానికి పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకుబ్, సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, అంబటి బిక్షం, దోస పాటి బిక్షం, పులిచింతల వెంకటరెడ్డి, చామకూరి వెంకటప్పయ్య, మండవ సైదులు, సారెడ్డి సైదిరెడ్డి, రాములు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పాల శ్రీహరి వర్ధంతి సందర్భంగా అన్నదానం

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాత వార్త :



వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ ల ఆధ్వర్యం లో శనివా రం మాజీ వర్తక సంఘం అధ్యక్షు లు దివంగత ఉప్పాల శ్రీహరి 3వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో శ్రీ రాఘవేంద్ర సూపర్ మార్కెట్ ముందు మెయిన్ రోడ్ లో 500 మంది పేదలకు, స్థానికుల కు అన్న ప్రసాద వితరణ గావించా రు. ఈ కార్యక్రమంలో ఉప్పాల నారా యణమ్మ, ఉప్పాల సత్య నారాయణ,శివ కుమారి ఉప్పా ల రమేష్, రోహిణి, చంద్ర శేఖర్ జయశ్రీ, వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ కరాలపాటి పాపారావు ఆర్ ఎస్ ఉప్పల రామనరేష్, అధ్యక్షులు వీరవెల్లి వెంకటే శ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు, కోశాధికారి కాళంగి నరసింహారావు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షులు పెను గొండ రాజ్యలక్ష్మి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి వెచ్చా శ్యామ ల మాధవ్ కోశాధికారి ఆరేటి వెంకటలక్ష్మి ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు మాశెట్టి అనం త రాములు వర్తక సంఘం అధ్య క్షులు నీరుమల్ల నరసింహారా వు, బచ్చు రామారావు, దాసా నాగేశ్వరరావు, చిలంచర్ల ఆనం ద్ బూరుగు శ్రీనివాస రావు, పెండ్యాల నాని, ప్రవీణ్ కుమార్, కనుమర్లపూడి ఆది నారాయణ చేపూరి అనంత రాములు అత్తలూరి నరసింహారావు, మాధవ్, దుర్గాప్రసాద్, ఉప్పాల భాస్కరరావు రామకృష్ణ, శేఖర్ పురుషోత్తం, మురళి, కొండల రా వు పారేపల్లి సత్యనారాయ ణ, నేరెళ్ల మణి, రాజ్యలక్ష్మి తదిత రులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ అక్రిడేషన్ కమిటీలో టీజేఏ ను చేర్చడం హర్షణీయం

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ)కు రాష్ట్ర అక్రిడి టేషన్ కమిటీలో స్థానం కల్పించినందుకు శనివారం టీజేఏ సూర్యపేట జిల్లా అధ్యక్షు డు షేక్ సైదా ఆధ్వర్యం లో హుజూర్ నగర్ టీజేఏ సూర్యా పేట జిల్లా కార్యాలయం నందు కేక్ కట్ చేసి జర్నలిస్ట్ లు సంబరాలు జరిపి సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా టీ జే ఏ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడు తూ 10 ఏళ్ల బి ఆర్ఎస్ పాలన లో



టీజేఏ యూనియన్ అక్రిడేష న్ కమిటీ లోకి రాకుండా చేశా రని 12 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో టీజే ఏ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ టీజేఏ అధ్యక్షులు రమణారావు రాజేంద్రనాథ్, గోరి తో పాటు తెలంగాణ జర్నలిస్టుల అసోసి యేషన్ కమిటీ సహకారంతో ఈ విజయం సాధించడం జరిగింద న్నారు. సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్య ల పరిష్కారానికి, కృషి చేస్తామ ని, అన్ని విధాలా సహా య సహకారాలు అందిస్తామ న్నారు ఈ కార్యక్ర మంలో టీజేఏ జిల్లా కమిటీ కోశాధికారి కొత్తపల్లి మధు సూదన్, జాయింట్ సెక్రె టరీ మక్బుల్ పాషా సభ్యులు కొల్లో జు నాగేంద్రచారి, భీమ పంగు వెంకటేశ్వర్లు, గోరంట్ల శ్రీనివాస్, బయ్యారపు రవీంద్ర, పెందుర్తి సతీష్, దాసరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోవాలి

**చింతలపాలెం (ప్రభాతవార్త) ఫిబ్రవరి 14:** ఈ నెల 16వ తేదీ సోమవారం రోజున మండలంలోని దొండపాడు గ్రామంలో గ్రామ పంచాయతీ నందు ఉదయం 9 గంటలకు స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరమును కంటి సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ చెన్నకేశ వెంకయ్య యాదవ్ శనివారం ప్రకటన ద్వారా తెలిపారు. కంటి సమస్యలు ఉన్నవారు వచ్చేటప్పుడు వెంట ఆధార్ కార్డు తెచ్చుకొని పేర్లను రిజిస్టర్ చేయించుకోవాలన్నారు. మరింత సమాచారం కొరకు 9014106299 నెంబర్ ను సంప్రదించగలరు.

# ఫిబ్రవరి 16న వార్డు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం

చైర్మన్,
వైస్ చైర్మన్ ఎన్నికలకు
కౌంట్‌డౌన్ జిల్లా కలెక్టర్ హనుమంతరావు
ఆదేశాలుఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా
నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: రాష్ట్ర ఎన్నికల సంఘ ం ఆదేశాల మేరకు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన వార్డు కౌన్సిలర్లతో ఈ నెల 16న ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో మున్సిపల్ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎన్నికల ప్రక్రియపై సమగ్ర దిశానిర్దేశం చేశారు. అన్ని మున్సిపాలిటీల్లో ఒకేసారి ప్రమాణ స్వీకారంజిల్లాలోని భువనగిరి, యాదగిరిగుట్ట, పోచంపల్లి, ఆలేరు, చౌటుప్పల్, మోత్కూర్ మున్సిపాలిటీల్లో ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు నిర్ణీత సమయానికి ప్రమాణ స్వీకారం చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఒకేసారి ప్రమాణ స్వీకారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి సంబంధించి సభా ప్రాంగణం, హాజరు నమోదు, భద్రత, ప్రోటోకాల్, రికార్డింగ్ తదితర అంశాలపై ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు పార్టీ ఫారమ్‌ల జారీచైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధిత రాజకీయ పార్టీల ద్వారా అధికారిక ఎ మరియు బి ఫారమ్‌లు జారీ చేయబడినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు , ఎక్స్ ఆఫిషియో సభ్యులు పాల్గొనే సమావేశంలో మెజార్టీ ఆధారంగా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తిగా రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీకి ఆథరైజ్డ్ అధికారుల నియామకంఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, వివాదాలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రతి మున్సిపాలిటీకి ప్రత్యేక



అధికారులను నియమించినట్లు అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. భువనగిరి మున్సిపాలిటీకి అదనపు కలెక్టర్ భాస్కర్ రావుయాదగిరిగుట్ట మున్సిపాలిటీకి గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, పోచంపల్లి మున్సిపాలిటీకి జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఆలేరు మున్సిపాలిటీకి ఆర్డీవో కృష్ణారెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీకి ఆర్డీవో శేఖర్ రెడ్డిమోత్కూర్ మున్సిపాలిటీకి అదనపు డీఆర్‌డీఓ సురేష్‌ను ఆథరైజ్డ్ అధికా రులుగా నియమించారు. ఈ అధికారులు ప్రమాణ స్వీకారం నుంచి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పూర్తి బాధ్యత వహిస్తారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలిచైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు కూడా చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే సభ్యులకు నిబంధనలు, విధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని మాస్టర్ ట్రైనర్లకు సూచించారు. రాజకీయంగా కీలకంగా మారనున్న ఎన్నికలుజిల్లాలోని పలు మున్సిపాలిటీల్లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు గణనీయమైన స్థానాలు గెలుచుకోవడంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మెజార్టీ ఆధారంగా చైర్మన్ పదవులు ఖరారు కానుండటంతో అన్ని పార్టీల దృష్టి ఈ ఎన్నికలపై కేంద్రీకృతమైంది. ఈ సమావేశంలో మాస్టర్ ట్రైనర్లు నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులు ,ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం

**బీబీనగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహాదేవపురం గ్రామంలో గల అతి ప్రాచీన దేవాలయాలైన అక్కన్న మాదన్నలచే నిర్మించబడిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి, ఉమామహేశ్వర ఆలయాలు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్, ఈవో రుద్ర వెంకటేశం లు తెలిపారు. శనివారం బ్రహ్మోత్సవాలలో ప్రారంభం కాగా ఆదివారం సాయంత్రం ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

### ఆలయ స్థల మహత్యం

..హైదరాబాదు నగరానికి అతి సమీపంలో వరంగల్ హైవే నుండి మూడు కిలోమీటర్ లోపు గల మహాదేవపురం గ్రామంలో గోల్కొండ నవాబు తానిషా ఆస్థానంలో ఉన్న మంత్రులు అక్కన్న మాదన్నలు హైదరాబాదు నుండి వరంగల్ వెళుతూ ఈ ప్రాంతంలో తరచూ విడిది చేసిన చేసేవారు. ఒకరోజు రాత్రి శ్రీకృష్ణుడు వారి ఇరువురికి స్వప్నంలో పరిసర ప్రాంతాల్లో తాము కొలువై ఉన్నామని తమకు ఆలయాలను నిర్మించాలని ఆదేశించారు. సువిశాలమైన ప్రదేశంలో పెద్ద ఎత్తున ఆలయాలను నిర్మించారు. మొదటి ఆలయంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి, రెండవ ఆలయంలో మహాదేవుడు శివుడు, మూడవ ఆలయంలో పార్వతి అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించారు. ఆలయ నిర్మాణ సమయంలో రామదాసు బందీ కావడంతో ఆలయాలు కొంత మేర





అసంతృప్తిగా మిగిలిపోయాయి. దక్షి ణాది రాష్ట్రాల్లో శ్రీకృష్ణ ఆలయాలు అరుదు. అందులో విష్ణు స్వరూపంలో నాలుగు చేతులతో ఆరు అడుగుల శ్రీ వేణుగోపాల స్వామి ఎక్కడ లేదని ఇక్కడ ఉన్న స్వామివారిని సంతాన వేణుగోపాల స్వామిగా పిలుస్తారని, ఇక్కడ స్థలపురాణం చెబుతున్నది.

### జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

మూడు రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం గణపతి పూజ, స్వస్తివాచనం, అంకురార్పణ, దీపారాధనతో ఉత్సవాలు ప్రారంబ మయ్యాయి. 18వ తేది ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో రుద్రాభిషేకం, అలంకరణ, పార్వతి అమ్మవారి కి అలంకరణ, కుంకుమార్చన రుద్ర స్వాహాకార హోమం, స్వామి వారి ఎదుర్కోలు, ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం, రాత్రి నంది వాహన సేవలు కార్యక్రమాలను నిర్వహిస్తారు. 16వ తేదీ సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ఎదుర్కోళ్లు సాయంత్రం శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. భువనగిరి స్వర్ణ గిరి దేవస్థానం నుండి స్వామివార్లకు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పిస్తారు. రాత్రి శ్రీ వేణుగోపాలస్వామి గరుడ వాహన సేవలు నిర్వహిస్తారు. 17వ తేదీ మంగళవారం తెల్లవారుజామున శ్రీ వేణుగోపాల స్వామి దివ్య విమాన రథోత్సవం పురవీధుల గుండా సాగుతుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## రామ లింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి భారీ ఏర్పాట్లు

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



భువనగిరి మండల పరిధిలోని బండ సోమారం, తాజపూర్ గ్రామాలలో శివరాత్రిని పురస్కరించుకొని ఆదివారం రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆలయాలలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సర్పంచులు కాటిక జంగయ్య, ర్యాఖల సంతోష శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేకువ జామునే స్వామి వారిని అలంకరించి రుద్రాభిషేకంతో మొదలై జలాభిషేకం, సామూహిక అభిషేకాలు, అష్టోత్తర బిల్వ పత్ర అర్చనలు, లింగోద్భవ కాలాభిషేకము స్వామి వారి కళ్యాణ మహోత్సవం, దివ్య దర్శనము, హారతి కార్యక్రమాలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేయు సందర్భంగా సంయమనం పాటించి భక్తులందరూ తీర్థ ప్రసాద కార్యక్రమాలకు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## భువనగిరి మున్సిపల్ పీఠం ఎవరిని వరించేనో

రేసులో నలుగురు మహిళలు ముమ్మర ప్రయత్నాలు

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త









: భువనగిరి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించినప్పటికీ మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరిని వరించేనో వేచి చూడాల్సిందే. జనరల్ మహిళకు కేటాయించడంతో ఎన్నికల్లో విజయం సాధించిన సీనియర్ నాయకులు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తూ చైర్మన్ బరిలో ఉన్నామని అధిష్టానానికి సంకేతాలు పంపుతున్నారు. బీసీకి కేటాయించాలని బీసీ సంఘాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ జనరల్ స్థానం కావడంతో11 వ వార్డుకు చెందిన గంజి శ్రీవాణి కి చైర్మన్ పీఠం దక్కుతుందని గుసగుసలు వినిపించడంతో పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు బీసీలకే దక్కాలనె ప్రతిపాదనతో ఆశావాహులు పట్టణ కేంద్రానికి కేటాయించాలని పట్టుపడుతుండడంతో స్థానిక శాసనసభ్యులు ఎవరికి మొగ్గుచూపుతారానే అయోమయం నెలకొంది. ఇదిలా ఉండగా చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు తాము అర్హులమని 7 వ వార్డుకు చెందిన కుక్క దూగ పద్మ, 29 వ వార్డుకు చెందిన పోతంశెట్టి మంజుల, 35 వ వార్డుకు చెందిన తంగళ్ళపల్లి శ్రీవాణి లు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. చివరకు చైర్మన్ పీఠం ఎవరిని వివరించెనో వేచి చూడాల్సిందే.